



19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com


## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

మంగళవారం 28-10-2025 పేజీలు: 17


●నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు..
●లోతట్టు ప్రాంతాలు జలమయం..

# విశాఖలో మొంథా అల్లకల్లోలం






●చెరువులు తలపిస్తోన్న రోడ్లు..ఎక్కడెక్కడ నేలమట్టమైన భారీ వృక్షాలు
●మూడు రోజులు భారీగా వర్షాలు తప్పవని వాతావరణం శాఖ వెల్లడి
●స్వయంగా ప్రత్యేక పరివేక్షణ చేస్తున్న స్పెషల్ సీఎస్..





2వ పేజీలో

## కేజీహెచ్ లో మరోసారి రిమాండ్

# ఖైదీ పరార్..!



➩ఏఆర్ కానిస్టేబుల్ గార్డ్ కళ్ళుగప్పి దర్జాగా తప్పించుకున్న ఖైదీ ➩కేజీహెచ్ లో కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న భద్రత డొల్లతనం ➩కేజీహెచ్ అడ్డాగా ఖైదీలు తప్పించుకునే ప్రయత్నాలు ➩విధులలో పోలీసుల నిర్లక్ష్యం ➩వన్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు..

దర్యాప్తు షరా మాములే..!

2లో

## ఏసీబీకి చిక్కిన ఇద్దరు

# అవినీతి అధికారులు..!!



●న్యాయం కోసం విసికిపోయి ఏసిబి ను ఆశ్రయించిన బాధితుడు
●30 వేలు అవినీతి సొమ్ము తో పట్టుబడ్డ సచివాలయం.. కార్యదర్శి,జివిఎంసి ఆర్ఐ ●భీమిలి మండలం బొగ్గు రోడ్డు సచివాలయంలో ఏసిబి పంజా ●నిందితులపై కేసు నమోదు

3వ పేజీలో

## విద్యుత్ పునరుద్ధరణకు

# ఏపీఈపీడీసీఎల్ సిద్ధం




● సీఎండి పృథ్వీతేజ్
● ప్రత్యేక అధికారుల నియామకం

విశాఖపట్నం, అక్టోబర్ 27, మేజర్న్యూస్: మొంథా తుపాను ప్రభావంతో విద్యుత్ సరఫరా వ్యవస్థలో ఏర్పడే అంతరాయాలను అత్యంత వేగంగా పునరుద్ధరించేందుకు (తరువాయి 2వ పేజీలో)

# దడ పుట్టిస్తున్న పురాతన భవనాలు



➤ఏ క్షణాన కుప్పకూతాయో ఆందోళనలో ప్రజలు ➤మొంథా తుపాను తో ప్రజల్లో అనుక్షణం భయం భయం ➤అనేక ఫిర్యాదులు చేసినా పట్టించుకోని పట్టణ ప్రణాళిక విభాగం ➤అత్యధికంగా పాత నగరంలో కాలం చెల్లిన భవనాలు➤ప్రమాదం జరిగితేనే అధికారులు పరుగులు..➤ప్రజల ప్రాణాలతో అధికారులు ఆటలు ➤జీవీఎంసీ ప్రధాన కమిషనర్ పరివేక్షణ నిల్

విశాఖపట్నం, అక్టోబర్ 27, మేజర్న్యూస్: మొంథా తుపాను నేపథ్యంలో శిథిలావస్థకు చేరుకున్న పురాతన భవనాలు దడ పుట్టిస్తున్నాయి. వీటి పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నిత్యం ప్రమాదకరంగా ఉన్న పురాతన భవనాలు మధ్య భయం భయంగా జీవనం సాగిస్తున్న వారికి మొంథా తుఫాను మరింత బయోమందోళనకులకు గురిచేస్తుంది. ఈదురు గాలులతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం ఏ భవనాన్ని కుప్పకూరుస్తుందో తెలియని అయోమయ పరిస్థితిలో బిక్కుమంటూ పలు ప్రాంతాల ప్రజలు గడుపుతున్నారు. వాస్తవానికి విశాఖ నగరంలో అనేక ప్రాంతాల్లో శిధిలవస్థకు చేరుకున్న పురాతన భవనాలు ఉన్నాయి. (తరువాయి 2వ పేజీలో)

# తూఫాన్ తో పలు రైళ్ళు రద్దు



విశాఖ సిటీ, అక్టోబరు 27, మేజర్న్యూస్: మొంథా తుపాను దూసుకొస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లను రద్దు చేసింది.

(తరువాయి 3వ పేజీలో)

# కేజీహెచ్ లో మరోసారి రిమాండ్ ఖైదీ పరార్..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ కేజీహెచ్ ఖైదీలు తప్పించుకునే అడ్డాగా మారింది. పలువురు ఖైదీలను వైద్య పరీక్షల నిమిత్తం కేజీహెచ్ తీసుకొచ్చిన సందర్భంలో ఖైదీలు తప్పించుకుంటున్నారు. వైద్యుల కళ్ళు గప్పి, పోలీసు సిబ్బందికి మస్కా కొట్టి అక్కడి నుంచి పరారవుతున్నారు. దీంతో కేజీహెచ్ లో భద్రత డొల్లతనం స్పష్టంగా కనిపిస్తుంది.పోలీసులు తమ విధులలో నిర్లక్ష్యం వహించడం వల్ల ఇలాంటి ఘటనలు వరుసుగా చోటు చేసుకుంటున్నాయి. పోలీసులు ఎంత అప్రమత్తంగా ఉన్నప్పటికీ కూడా ఖైదీలు వారి నుంచి చాకచక్యంగా తప్పించుకుంటున్నారు. తాజాగా విశాఖ కేజీహెచ్ లో మరో ఖైదీ అక్కడి నుంచి తప్పించుకున్న ఘటన చోటు చేసుకుంది. కేజీహెచ్ లో మరోసారి రిమాండ్ ఖాదీ పరార్ కావడంతో పోలీసులపై విమర్శలు వచ్చి పడుతున్నాయి. కేజీహెచ్ లో సీసీ కెమెరాలకు గుడ్డి లోపం ఉండటంవల్ల ఖైదీలను గుర్తించి పట్టుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారు. కరుడుగట్టిన అనేక మంది దొంగలు, కేడీలు కేజీహెచ్ రాజేంద్రప్రసాద్ వార్డు నుండి పరారవుతున్నారు. ఆదివారం అర్ధరాత్రి అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లు కేజీహెచ్ రాజేంద్రప్రసాద్ వార్డు నుండి అర్ధరాత్రి 2 గంటల సమయంలో తప్పించకు పారిపోయాడు. తమిళనాడు రాష్ట్రం,దిండిగల్ జిల్లా కు చెందిన తమిళ్ సెల్వన్ నటరాజన్ అనే ఖైదీ కొన్ని నెలల క్రితం గంజాయి కేసులో అనకాపల్లి ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. కడుపునొప్పి అతిగా వస్తుంది అంటూ సిబ్బందిని నమ్మబలికి కేజీహెచ్ రాజేంద్రప్రసాద్ వార్డులో అడ్మిట్ అయ్యాడు. చివరకి ఏఆర్ కానిస్టేబుల్ గార్డ్ కి కళ్ళుగప్పి దర్జాగా ఆదివారం అర్ధరాత్రి సోమవారం తెల్లవారుజాము సమయంలో రాజేంద్రప్రసాద్ వార్డు నుండి తప్పించుకొని పారిపోయాడు. దీంతో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

**కేజీహెచ్ లో భద్రత డొల్లతనం..**

అనేక వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతున్న కేజీహెచ్ లో భద్రత డొల్లతనం స్పష్టంగా కనిపిస్తుంది. అక్కడ ఉన్న సీసీ కెమెరాలు ఏవి కూడా సరిగా పనిచేయకపోవడం నేరస్థులకు అనుకూలంగా మారింది. అలాగే అక్కడ సిబ్బంది వ్యవహరించే అసాంఘిక సంఘటనకు కూడా అడ్డాగా మారింది. అసలు కేజీహెచ్ లో ఏమి జరుగుతుందో బయట వ్యక్తులకు తెలియని పరిస్థితి నెలకొంది. అక్కడ సిబ్బంది నిర్లక్ష్యం ఒకపక్క ఉండగా మరోపక్క ఖైదీలను అక్కడికి పరీక్షలు కోసం తీసుకొచ్చే పోలీసుల నిర్లక్ష్యం కూడా స్పష్టంగా కనిపిస్తుంది. కేజీహెచ్ తీసుకువచ్చిన తర్వాతే ఖైదీలు తప్పించుకుంటున్నారంటే దీనిపై లోతుగా ఆలోచించవలసిన విషయమే. పోలీసులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న అది ఖైదీలకు అనుకూలంగా మారుతుంది. అక్కడ నుంచి తప్పించుకోవడానికి అవకాశంగా మారుతుంది. సిపి దీనిపై దృష్టి సారించి ఇకపై ఇలాంటి ఘటనలు కేజీహెచ్ లో చోటు చేసుకోకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దడ పుట్టిస్తున్న పురాతన భవనాలు



(మొదటి పేజీ తరువాయి)

వాటిలో అత్యధికంగా వన్ టౌన్ ప్రాంతంలో ప్రతి వార్డులో పదుల సంఖ్యలో ప్రమాదకర స్థితిలో పురాతన భవనాలు ఉన్నాయి. ఆయా భవనాలు పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. గతంలో పలు కాలం చెల్లిన భవనాలు కూలిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయినప్పటికీ అధికారులు వీటిపై దృష్టి సారించకపోవడం సర్వత్ర విమర్శలకు తావిస్తుంది. వాస్తవానికి ఏదైనా భవనం కూలిపోయే స్థితిలో ఉంటే ఆ భవన యజమానులకు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం వారు నోటీసులు జారీ చేయాలి. అప్పటికి భవన యజమాని స్పందించకపోతే ఆ భవనాన్ని అధికారులే కూల్చివేయాలి. సదరు భవనం కూర్చి వేయడానికైన ఖర్చును భవన యజమాని నుంచి వసూలు చేయాల్సి ఉంది. కానీ ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. నూతన భవనాలు అదనపు అంతస్తుల లోపాయికార ప్రోత్సాహంలో ఉన్న ఉత్సాహం ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా ఉన్న పురాతన భవనాల పై అధికారులకు లేదని ప్రజలు మండిపడుతున్నారు. మరోవైపు ప్రమాదకరంగా మారిన పురాతన భవనాల చుట్టుపక్కల నివసించే వారే కాకుండా భవన రహదారిలో నుంచి వాహనదారులు స్కూలుకు వెళ్లే చిన్నారు నిత్యం వెళ్లి వస్తుంటారు.ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెనువెంటనే శిథిలావస్థలో ఉన్న పురాతన భవనాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**పూర్ణ మార్కెట్లో వాలిన భవనం పరిస్థితి అంతే..**

పూర్ణ మార్కెట్ ప్రాంతంలో ఇటీవల నాలుగు అంతస్తుల భవనం ఒకవైపుకు ఒరిగిన తెలిసిందే. ఈ భవనం పిల్లర్లు వారి ఒకవైపు వాలిపోయి బీటలు వారి ప్రమాదకరంగా మారింది. దీంతో స్పందించిన అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకొని అక్కడ నివాసం ఉంటున్న వారిని వేరే ప్రాంతానికి తరలించి చేతులు దులుపుకున్నారు. అయితే భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని స్థితిలో ఉంది. ఈ భవనం చుట్టూ నివసించే వరకే కాకుండా నిత్యం ఈ రహదారిలో పూర్ణ మార్కెట్ కు వెళ్లేవారు పెద్ద సంఖ్యలో వెళుతుంటారు. ప్రమాదకరంగా ఉన్న ఈ భవనాన్ని తొలగించి ప్రజల ప్రాణ ఆస్తి నష్టాలు జరగకుండా చూడాలని అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. కానీ నెలలు గడుస్తున్నా అధికారులు ఆ భవనాన్ని తొలగించలేదు. ప్రస్తుత తుఫాన్ నేపథ్యంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

# విద్యుత్ పునరుద్ధరణకు ఏపీఈపీడీసీఎల్ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఏపీఈపీడీసీఎల్ పూర్తి స్థాయిలో సమయత్తమైనట్టు సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని శాఖలకు సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తిన వెంటనే గంటల వ్యవధిలోనే పునరుద్ధరణ చేపట్టాలని, దీనికి అవసరమైన సిబ్బంది, వనరులు, సామాగ్రి సర్వసన్నద్ధంగా ఉన్నాయని తెలిపారు. సంస్థ పరిధిలోని 11 జిల్లాల అధికారులను ముందుగానే అప్రమత్తం చేశామని, ముఖ్యంగా తుపాను ప్రభావిత ప్రాంతాలైన కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, విశాఖపట్నం, అనకాపల్లి, ఏ.ఎస్.ఆర్. పాడేరు జిల్లాల్లో ప్రతి మండలానికి పునరుద్ధరణ చర్యల కోసం విస్తృత ఏర్పాట్లు చేశామని తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ చర్యల కోసం సుమారు 15,000 విద్యుత్ స్తంభాలు, 950 ట్రాన్స్ఫార్మర్లు, 115 క్రేన్లు, 80 జేసీబీలు, 144 వైర్‌లెస్ హ్యాండ్‌సెట్లు, 285 పవర్‌సాలు, 254 పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు మరియు మొబైల్ డీటీఆర్ రిపేర్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. తుపాను పునరుద్ధరణ చర్యలు పూర్తయ్యే వరకు ఉద్యోగుల సెలవులను రద్దు చేసినట్లు ప్రకటించారు.సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ టి.వి. సూర్యప్రకాష్ కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పర్యటిస్తూ అధికారులకు సూచనలు అందిస్తున్నారని తెలిపారు. అవసరమైన మెటీరియల్ తరలింపును ప్రాజెక్ట్స్ డైరెక్టర్ టి. వనజ కార్పొరేట్ కార్యాలయం నుండి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. పునరుద్ధరణ చర్యలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు సీజీఎం ఎల్. మహేంద్రనాథ్ (కోనసీమ), ఎల్. దైవప్రసాద్ (కాకినాడ), ఎస్. రాజాబాబు (పశ్చిమ గోదావరి), ఎస్. విజయ్ ప్రతాప్ (అనకాపల్లి) జిల్లాలకు ప్రత్యేక అధికారులుగా నియమించామని పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని ఇతర జిల్లాల నుండి సుమారు 7వేల మంది సిబ్బంది, అవసరమైన సామాగ్రిని పెద్దఎత్తున తుపాన్ ప్రభావిత ప్రాంతాలకు తరలించామన్నారు. రాష్ట్రంలోని ఇతర విద్యుత్ సంస్థల నుండి కూడా సుమారు 2 వేల మంది సిబ్బంది సహాయక చర్యల కోసం చేరుకున్నారని, ఈ ప్రక్రియను సీజీఎం వి. విజయలలిత పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అత్యవసర సేవలైన తుపాను సహాయక కేంద్రాలు, హాస్పిటళ్లు, మొబైల్ టవర్లు, సబ్ స్టేషన్లు మొదలైన వాటికి నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు జనరేటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచనల మేరకు, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, పునరుద్ధరణ పనులను సురక్షితంగా కొనసాగించాలనే ఆదేశాలను సిబ్బందికి ఇచ్చినట్లు సీఎండీ తెలిపారు. వర్షాల సమయంలో ఉరుములు, పిడుగులు పడుతున్నప్పుడు విద్యుత్ ఉపకరణాలను వినియోగించకూడదని, తెగిపడిన వైర్లు, స్తంభాలు, చెట్ల కొమ్మల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. తుపాను ప్రభావంతో ఏర్పడే విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 లేదా స్థానిక కంట్రోల్ రూమ్ నంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

**కంట్రోల్ రూమ్ నెంబర్లు....**

విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయం-8331018762, కాకినాడ-9490610856, పెద్దాపురం-9493178728, జగ్గంపేట- 94906 10097, అమలాపురం-9490610101, రామచంద్రపురం- 9493178 821, రాజమహేంద్రవరం రూరల్-9493178862, రాజమహేంద్రవరం టౌన్-9490610855, నరసాపురం - 7382050943, నరసాపురం-9490610151, భీమవరం - 9490610143, ఏలూరు- 944090 4037, జంగారెడ్డిగూడెం - 9491030712, అనకాపల్లి-9490610023, కశింకోట - 8333811271, కశింకోట-8333811272, నర్సీపట్నం - 9491030723, పాడేరు-9440812511, రంపచోడవరం - 9059194449, విశాఖపట్నం జోన్-I - 9490610018, జోన్-II - 9490610020,జోన్-III-9491030721, శ్రీకాకుళం- 440635529, టెక్కలి-9490610050, పలాస-7396615568, పలాస-6281655632, పలాస-9550568756, పలాస - 7981310114, పాలకొండ-8332843546, పార్వతీపురం-9492016109, విజయ నగరం టౌన్-8465090654,విజయనగరం రూరల్-8332826430

# విశాఖ లో 'మొంథా'అల్లకల్లోలం

**విశాఖ సిటీ, అక్టోబరు 27, మేజర్‌న్యూస్:** నైరుతి,పశ్చిమమధ్య బంగాళాఖాతంలో మొంథా తుపాన్ ముప్పు పొంచి ఉంది. మోంథా తుఫాన్ ప్రమాధ ఘంటికలు వేళ రాష్ట్ర ప్రభుత్వం,ప్రజలు కలిసి ఎదుర్కొడానికి సిద్ధమయ్యారు. ముందస్తు హెచ్చరికలతో ప్రజలు ఇల్లలకు పరిమితం కావడంతో ప్రాణ నష్టం పెద్దగా ఉండకపోవచ్చని అంచనాలు ఉన్నాయి. గంటకు 18 కిలోమీటర్ల వేగంతో కదిలిన మొంథా తుపాన్ సోమవారం సాయింత్రనికి చెన్నైకి 600 కిలోమీటర్ల దూరంలోనూ, విశాఖపట్నానికి 710 కిలోమీటర్లు కాకినాడకి 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్రతుపానుగా మారే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ ప్రభావంతో తీరం వెంట గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధగా ఉండవద్దని అధికారులకు ప్రభుత్వం హెచ్చరికలను జారీ చేసింది.రాష్ట్రమంతా జలమైన వరద నీరు ఏరులై పారుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. శిబిరాల్లో తలదాచుకుంటున్న వారికి అరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య సౌకర్యం అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం సర్వ సన్నద్ధంగా ఉండి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహించింది. తీర ప్రాంతంలో ప్రత్యేక జాగర్తలు తీసుకోవాలని సిఎం అదేశించారు.వ్యవసాయ నష్టాన్ని త్వరిత గతిని లెక్కించాలని అదేశాలున్నాయి. చెట్లు కూలడంతో మూసుకు పోయిన రహదారులు వెంటనే క్లియర్ చెయ్యాలన్నారు. విద్యుత్ సౌకర్యాం పై ఆ శాఖ అధికారులు నిరంతరం చర్యలు ఉండాలన్నారు. ఆస్తి, ప్రాణ నష్టం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. గ్రామ స్థాయి అధికారులు సైతం అప్రమత్తం చేసింది. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు పడతున్నాయి. తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. జిల్లాల్లో ఇప్పటికే విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. నేటి రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడంతో ప్రతి జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశారు. వదంతులను నమ్మవద్దని ప్రశాంతంగా ఉండాలని, భయపడవద్దని అధికారులు కోరుతున్నారు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం మీ మొబైల్ ఫోన్లను ఛార్జ్ చేసుకుంటూ ఉండాలని, వాతావరణ హెచ్చరికలు కోసం ఎస్ ఎం ఎస్ లను గమనిస్తూ ఉండాలని సూచించారు.

**96 తుఫాన్ కు మించి ఉండవచ్చు:**

కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు..1996 తుపాను కు మించి ఈ తుపాను వచ్చే అవకాశముందని అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రజలు వీలయినంత వరకూ బయటకు రావద్దని ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు సూచించిన వెంటనే సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళాలని కోరుతున్నారు. విద్యుత్తు మెయిన్ స్విచ్ ను...ఈదురుగాలులు వీచే సమయంలో అవసరమైన పత్రాలు, సర్టిఫికెట్స్ మరియు విలువైన వస్తువులను భద్రపరచుకోవాలి జిల్లా కలెక్టర్లు సూచించారు. బలమైన విదూరు గాలులు వచ్చిన సమయంలో ఎలక్ట్రికల్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలని అధికారులు కోరారు. అన్ని ఎలక్ట్రికల్ ఉపకరణాలు మరియు గ్యాస్ కనెక్షలను తీసివేయాలని, తలుపులు మరియు కిటికీలు మూసి ఉంచాలని కోరారు. మీ ఇల్లు సురక్షితం కాకపోతే, తుపాను ప్రారంభం కాకముందే సురక్షితమైన ప్రాంతానికి చేరుకోవాలని కోరారు. పాత భవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు స్తంభాల కింద ఉండవద్దని, పశువులు, పెంపుడు జంతువులకు కట్టిన తాడును విప్పి వాటిని వదిలివేయాలని, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

**ప్రజలు అప్రమత్తం:**

వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలతో ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ముందుగానే నిత్యావసర వస్తువులు నిల్వ ఉంచుకున్నారు. దూరపు ప్రయాణాలను వాయిదా వేసుకున్నారు. యెన్ని జాగర్తలు తీసుకున్నా లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. తూఫాన్ ఎప్పుడు తీరం దాటుతుండా అని ఊపిరి బిగపట్టి ఎదురు చూస్తున్నారు.

**పునరావాసం:**

తుఫాన్ కు నష్టపోయిన కుటుంబాలకు పునరావాసం, నిత్యావసర సరుకులు అందించాలని ముఖ్యమంత్రి అదేశించారు. కుటుంబానికి 3వేలు 25 కేజీల బియ్యం ఇతర నిత్యావసర సరుకులు అందించాలని చంద్రబాబు నాయుడు అదేశించారు.

## పోర్ట్ లో విజిలెన్స్ వారోత్సవాలు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ నెల 27 నుంచి నవంబర్ 2 వరకూ జరిగే వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పోర్ట్ పరిపాలనా భవనంలోని సాంబమూర్తి ఆటోరియంలో నిర్వహించారు. విశాఖపట్నం పోర్ట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ అరుణ్ ప్రసాద్ పోర్ట్ విభాగాధిపతులతో కలిసి అధికారులు మరియు సిబ్బందితో "విజిలెన్స్ ప్రమాణం" చేయించారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మరియు ఇతర విభాగాధిపతులు ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. అవినీతి నిరోధకత పై అవగాహన కల్పిసూపి సంస్థ పురోగతికి అయినా నైతిక విలువలు. పునాది అని తెలిపారు. విజిలెన్స్ అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కర్తవ్యనిష్ఠతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా పోర్ట్ లో వారోత్సవాలకు అధికారులు శ్రీకారం చుట్టారు. వారోత్సవాలలో భాగంగా ఉద్యోగుల కోసం వివిధ పోటీలతో పాటు నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యువతలో నైతికత పట్ల అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం.సామాన్యులకు విజిలెన్స్ పై అవగాహన కల్పించేందుకు..సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలు తెలిపేలా. ప్రజా అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు.

## విజయ మెడికల్‌తో న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ భాగస్వామ్యం



**ఆరిలోవ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** విశాఖ ఆరిలోవ హెల్త్ సిటీలో గల విజయ మెడికల్ సెంటర్ తో భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డయాగ్నోస్టిక్ చైన్లలో ఒకటైన న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ తో భాగస్వామ్యం చేసుకోవటం ద్వారా ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించింది. ఈ సందర్భంగా న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జిఎస్ కే వేలు, విజయ మెడికల్ సెంటర్ డైరెక్టర్, రేడియాలజీ చీఫ్ డాక్టర్ సుమన్ కలగర తెలిపారు. వైజాగ్‌లోని హెల్త్ సిటీలో అతిపెద్ద ప్రధాన కార్యాలయం కలిగిన విజయ మెడికల్ సెంటర్, భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర ఇంటిగ్రేటెడ్ డయాగ్నోస్టిక్ సౌకర్యం ఆంధ్రప్రదేశ్‌లోని 8 నగరాల్లో 18 ప్రదేశాలలో విజయ కార్యకలాపాలను నిర్వహిస్తోందన్నారు. విశాఖపట్నం లో 10 ఇంటిగ్రేటెడ్ డయాగ్నోస్టిక్స్ కేంద్రాలను విజయ కలిగి ఉందన్నారు. తెలుగు రాష్ట్రాలలోని 10 నగరాల్లో ఈ రెండు సంస్థలూ నిర్వహిస్తోన్న కార్యకలాపాలు రాబోయే 60 రోజుల్లో విజయ మెడికల్ సెంటర్ బ్రాండ్ పేరిట విలీనం చేయబడతాయన్నారు. ఈ భాగస్వామ్యం రాబోయే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 59 జిల్లాల్లో ప్రత్యక్ష డయాగ్నోస్టిక్స్ కార్యకలాపాలను నిర్వహించాలని యోచిస్తోందన్నారు.

## అభయ గణపతి ప్రతిష్టాపన ఊరేగింపు మహోత్సవంలో పాల్గొన్న సిరమ్మ

**మధురవాడ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** విజయనగరం, ధర్మపురిలోని పతివాడ వీధిలో శ్రీ అభయ గణపతి ప్రతిష్టాపన ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆహ్వానం మేరకు



ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్. ఆర్.సీ.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ సోమవారం శ్రీ అభయ గణపతి ప్రతిష్టాపన ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం ఆమె గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచా గ్రవ్య ప్రాసన, పరిషత్ గోపూజా తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, ముఖ్యనాయకులు, గ్రామ ప్రజలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాక్టివ్ గా ఉన్న రౌడీషీటర్ల పై పోలీసులు ఉక్కు పాదం

- పెందుర్తి సిఐ సతీష్ పనితీరు భేష్...!
- ప్రజలకు నేరుగా పరిష్కారం కు సీఐ ముందు అడుగు
- సీపీ ఆదేశాలతో దూసుకుపోతున్న
- పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్ గా ఉన్న రౌడీషీటర్ల పై పోలీసులు ఉక్కు పాదం మోపారు. ఇకపై ఎలాంటి అరాచకాలుకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగిన ప్రవర్తిస్తే పోలీసులు ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఎటువంటి నేరాలు చేయకుండా సమాజంలో తమకంటూ ఒక మంచి పేరు వచ్చేలా తమ కుటుంబాలను పోషించుకునేందుకు వ్యాపారాలు లేదా వివిధ పనులలో చేరి మంచిగా బ్రతకాలని సూచించారు. లేని పరిస్థితులలో అటువంటి రౌడీషీటర్ల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ , పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేరప్రవృత్తి కలిగిన 12 మంది రౌడీషీటర్లపై సోమవారం చర్యలు తీసుకున్నారు. వారు తిరిగి నేరాలకు పాల్పడకుండా ఉండేందుకు, సంబంధిత సమాచారంతో వారిని పెందుర్తి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ వారికి ఆరు నెలలపాటు శాంతి, భద్రతలు కాపాడాలని ఆదేశించి,



ప్రతి వ్యక్తి నుండి రూ.3,00,000ల విలువైన స్వీయ బాండ్ తీసుకొని వారికి బైండోవర్ విధించారు. ఈ కాలంలో వారు మళ్లీ ఎటువంటి నేరాలకు పాల్పడితే, బాండ్‌లో పేర్కొన్న మొత్తం కోర్టు ఖజానాకు జమ చేయవలసి ఉంటుంది. అలా చేయకపోతే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత , శాంతి కాపాడటంలో ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. ప్రజలు కూడా ఇలాంటి చర్యలకు సహకరించి, క్రైమ్-ఫ్రీ పెందుర్తి కోసం పోలీసులతో కలసి పనిచేయాలని పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తెలిపారు. రౌడీ షీటర్లు తమ నేర ప్రవృత్తిని వదిలి సమాజానికి ఉపయోగపడే విధంగా తమ కుటుంబంతో సుఖ సంతోషంగా ఉండే విధంగా వారి ప్రవర్తనలో మార్పు రావాలని పేర్కొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి అధికారులు..!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఏసీబీకి వరుసగా అవినీతి అధికారులు పట్టుబడుతున్నారు. ఎప్పటికప్పుడు దొరుకుతున్నప్పటికీ కూడా తమ చేతివాటాన్ని వదలకుండా ప్రదర్శిస్తూ ఉన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేసే కింద స్థాయి నుంచి పై స్థాయి అధికారులకు లంచాలు కలవాటు పడి అవినీతి అధికారులుగా ముద్రపడ్డారు. భీమిలి మండల లో తాజాగా ఇద్దరు అవినీతి అధికారలు ఓ పని చేసి పెట్టేందుకు బాధితుని పనికి తగినట్టు నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన పనికి లంచం ఇవ్వడానికి ఇష్టపడని సదరు బాధితుడు ఏసిబి ని ఆశ్రయించి అవినీతి అధికారిపై ఫిర్యాదు చేశాడు.వెంటనే ఏసీబీ రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా ఆ అధికారుల ను పట్టుకుంది. అతనిపై కేసు నమోదు చేసింది.ఎసిబి డిజి ఆదేశాల మేరకు అవినీతి అధికారిపై వచ్చిన ఫిర్యాదుతో భీమిలి మండలం బొగ్గ రోడ్డు సచివాలయం సెక్రటరీ ,జీవీఎంసీ జోన్ వన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. భీమిలి మండలం బొగ్గ రోడ్డు సచివాలయం జీవీఎంసీ సెక్రటరీ వై స్వామి నాయుడు ఇంటి పన్ను ట్యాక్స్ కోసం బాధితుడు సచివాలయంలో అప్లే చేసుకున్నాడు.దీనితో సచివాలయంలో సెక్రెటరీ,జీవీఎంసీ జోన్ 1 రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇంటి ట్యాక్స్ పై 60 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు..బాధితుడు నేను అంత ఇచ్చే పరిస్థితుల్లో లేనని చెప్పడంతో ఇంటి ట్యాక్స్ చేయకుండా కాలయాపన చేశారు ఇద్దరు అధికారులు దీనితో మరోసారి ఆ ఇద్దరు అధికారుల చుట్టూ ప్రాధ్యాన పడ్డారు.. దీనితో 50 వేల రూపాయల కు బేరం కుదుర్చుకుని ముందు గా ముప్పై వేలు రూపాయలు ఇవ్వాలని పని అయిన తర్వాత 20 వేలు ఇవ్వాలని ఇద్దరు అధికారులు బాధితుడు కు తెలియజేసారు.నిజాయితీ గా నాకు ఇంటి ట్యాక్స్ వేయవలసిన అధికారులు డబ్బులు అడగడంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.బాధితుడు ఫిర్యాదు తో డిఎస్పీ రమణ మూర్తి అద్వర్యం లో ఏసిబి టీం సచివాలయంలో సెక్రటరీ వై స్వామి నాయుడు,జివిఎంసి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం.రాజు ను 30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. వీరి పై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ రమణ మూర్తి తెలిపారు.

**ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే నేరుగా ఫిర్యాదు చేయండి..**

అవినీతి అధికారులపై ప్రజల ఫిర్యాదు కోసం అవినీతి నిరోధక శాఖ ప్రజల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన 14400 నెంబరును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా అధికారులు వేధింపులకు పాల్పడితే ప్రజలు ఈ నెంబర్ ద్వారా అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించ వచ్చని డిజిపి పేర్కొన్నారు.

# తూఫాన్ తో పలు రైళ్ళు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

మంగళ, బుధవారం నడవాల్సిన మొత్తం 67 రైళ్లను రద్దు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ ప్రభావం ప్రారంభమైందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తా జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ దగ్గరకు వచ్చే కొద్దీ ప్రభావం తీవ్రత యెక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చికలతో రైల్వే పలు రైళ్ల రద్దు నిర్ణయం తీసుకుంది. గడచిన 6 గంటల్లో గంటకు 18 కి. మీ వేగంతో కదిలిన మొంథా తుపాను ప్రస్తుతం చెన్నైకి 520కి.మీ, కాకినాడకి 570 కి.మీ., విశాఖపట్నానికి 600 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. సముద్ర తీరం వెంబడి గంటకు 90-110 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. పాండిచ్చేరితో పాటుచెంగల్పట్టు, విల్లుపురం, చెన్నై, కాంచీపురం, తిరువళ్లూరు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తుపాను కారణంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేయడంతో రైల్వే ఈ నిర్ణయం తీసుకుంది. రద్దు, మళ్లింపు..

**రైళ్ల స్వల్పకాలిక రద్దు జాబితా:**

రానున్న మొంతా తుఫాను దృష్ట్యా మరియు ప్రయాణీకుల భద్రత దృష్ట్యా, వాల్టెయిర్ ప్రాంతం మరియు అనుసంధాన మార్గాలలో నడుస్తున్న అనేక కోచింగ్ రైళ్లను ముందు జాగ్రత్త చర్యగా రద్దు చేస్తున్నట్లు తూర్పు తీర రైల్వే ప్రకటించింది. వాల్టెయిర్ డివిజన్ 27.10.2025 నుండి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్, దువ్వాడ మరియు రాయగడ వద్ద హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసింది.

విశాఖపట్నం: 0891-2746330, 0891-2744619, విజయనగరం: 08922-221202, శ్రీకాకుళం రోడ్: 08942-286213, 08942-286245, దువ్వాడ:




0891-2883456, రాయగడ: 0891-2885744, 0891-2885755, నౌపద: 0891-2885937, అరకు: 08936-249832, కోరాపుట్: 0891-2884318, 0891-2884319, జగదల్పూర్: 0891-2884714,0891-2884715, బొబ్బిలి: 0891-2883323, 0891-2883325




# ప్రాణ ఆస్తి నష్టం లేకుండా చర్యలు

- సంయుక్త కలెక్టర్ సేతు మాధవ్ తో కలిసి మత్స్యకార గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే మాధవి



**పూసపాటిరేగ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ముంతా తుఫాన్ పై ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని మత్స్యకార కుటుంబాలకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మనో ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశారు. మత్స్యకార గ్రామాలైన పులిగడ్డ, కోనాడ, తిప్పలవలస గ్రామాలలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి జిల్లా సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్ తో కలిసి సోమవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మత్స్యకారులతో కలిసి సముద్ర తీరాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. పునరావాస కేంద్రాలతో పాటు అవసరమైతే ఆహారం, వైద్యం వంటి పరిస్థితులపై అధికారులతో సమీక్షించారు. కూటమి ప్రభుత్వం తుఫానుపై ముందుగానే మేల్కొని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. ఇటువంటి ప్రాణ నష్టం గాని, ఆస్తి నష్టం గానీ లేకుండా ఉండేందుకు అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. అలాగే ఎటువంటి అంటురాగాలు రాకుండా వైద్య బృందాలు నిరంతరం పనిచేయాలని, అదే విధంగా తాగునీరుతో పాటు విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయా శాఖ అధికారులను ఆదేశించారు.

## అత్యవసర సేవలకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లు

: నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య




**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 28, మేజర్ న్యూస్:** మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నగర వ్యాప్తంగా రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసినట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఒక్కో వార్డుకు 20 మంది చొప్పున టీం సభ్యులు సిద్ధంగా ఉన్నారన్నారు. సర్కిల్ వారీగా ఎంపిక చేసిన టీం సభ్యులను సహాయక చర్యలు నిమిత్తం ఏర్పాటు చేశామని చెప్పారు. రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు తుఫాను నేపథ్యంలో ప్రజలకు అవసరమైన అత్యవసర సేవలను క్షణాల్లో అందిస్తారని తెలిపారు. సహాయక చర్యలను ముమ్మరం చేసేందుకు ఈ తరహా టీంలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే తుఫాను తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. శిధిల భవనాలు, పెంకిటిళ్లు, పూరిగుడిసెలలో నివసించేవారు సమీపంలో ఉన్న పునరావాస కేంద్రాలకు వెళ్లడం మంచిదని సూచించారు. అలాగే అత్యవసరమైతే తప్ప తుఫాన్ సమయంలో ఎవరు బయటకు రావద్దని చెప్పారు. మూడు రోజులకు సరిపడా నిత్యావసరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అత్యవసర సేవల నిమిత్తం ఇప్పటికే జెసిబిలు, ట్రాక్టర్లు, కట్టర్లు, జనరేటర్లు సిద్ధం చేశామన్నారు. నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో మరిన్ని ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని నల్లనయ్య వెల్లడించారు.

# ముంచుకొస్తున్న మొంథా తుఫాన్

- విరుచుకుపడుతున్న గాలుల ఉధృతి
- తీరం ఒడ్డుకు చేర్చిన పడవలు





పూసపాటిరేగ, అక్టోబర్ 27, మేజర్ న్యూస్: మండలంలోని తీర ప్రాంత గ్రామాల్లో ముంతా తుఫాను సోమవారం తీవ్ర ప్రభావం చూపింది. మూడు రోజులపాటు తుఫాన్ ప్రభావం ఉంటుందని ప్రభుత్వం హెచ్చరికల నేపథ్యంలో ఓవైపు అధికారులు మత్స్యకారులను అప్రమత్తం చేసినప్పటికీ గాలుల ఉధృతి పెరిగింది. మత్స్యకారులకు సంబంధించిన బోట్లను కూడా ఆదివారం సాయంత్రానికే తీరప్రాంత లో ఉన్న సుదూర ప్రాంతాలకు తరలించారు. సముద్రం కూడా కాస్త అల్లకల్లోలంగా మారడంతో చేపల వేటకు వెళ్లని మత్స్యకారులు తమ ఇళ్లకే పరిమితమయ్యారు. తుఫాను తీవ్ర ఉధృతం దాల్చితే తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులు చర్యలు చేపట్టారు. మత్స్యకార గ్రామాలతో పాటు లోతట్టు ప్రాంతంలో ఉన్న గ్రామాలను కూడా గుర్తించి అవసరమైతే ప్రత్యేక షెల్టర్లలో ప్రజలను తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీ సీఈవో మండల అధికారి అంతరంగాన్ని అప్రమత్తం చేయగా జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు మురళీకృష్ణ చింతపల్లి పరిసర ప్రాంతాలను పరిశీలించి తుఫాను విపత్తును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానికులకు అవగాహన కల్పించారు. మండల అధికారి యంత్రాంగం తో పాటు గ్రామస్థాయి అధికారులు కూడా గ్రామాల్లో మకాం వేసే విధంగా జిల్లా అధికారి యంత్రాంగం చర్యలు చేపట్టింది.

# మత్స్యకారులు అప్రమత్తం అవ్వాల్సిందే

- తీరప్రాంత గ్రామాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**భోగాపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** బలమైన గాలులు వర్షంతో పాటు అత్యంత బలంగా దూసుకు వచ్చే ఈ తుఫానును ఎదుర్కొనేందుకు యంత్రాంగమంతా సిద్ధమవ్వాలని జిల్లా కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, ఎస్పీ దామోదర్ సూచించారు. సోమవారం భోగాపురం మండలం ముక్కాం తీర ప్రాంతాన్ని వారు అధికార యంత్రాంగంతో కలిసి సందర్శించారు. మొంథా తుఫాను తీవ్రత దృష్ట్యా మత్స్యకారులెవ్వరూ సముద్రంలోకి వేటకు వెళ్లొద్దన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ గ్రామస్తులతో సమావేశమై పలు సూచనలు అందించారు. మొంథా తుఫాను తీవ్రంగా ఉంటుందని, తీరం వెంబడి గాలులు తీవ్రంగా ఉంటాయన్నారు. తుఫాను తీరం చేరేంత వరకు మత్స్యకారులెవ్వరూ సముద్రంలోకి చేపలవేటకు వెళ్ళవద్దన్నారు. తీర ప్రాంత గ్రామాలో రక్షణ చర్యలు చేపట్టేందుకు పోలీసుశాఖ, ప్రజలకు సహాయక చర్యలు అందించేందుకు రెవెన్యూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మినహా ప్రజలెవ్వరూ ఇల్లు విడిచి బయట ప్రాంతాలకు వెళ్ళవద్దన్నారు. గతంలో వచ్చిన హుద్ హుద్, నీలం తుఫానులను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు, జాగ్రత్తలు చేపట్టిందన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి, తక్షణ చర్యలు చేపట్టేందుకు జిల్లా పోలీసుశాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఎలక్ట్రికల్, వైద్య, రెవెన్యూ మరియు ఇతర శాఖలను కూడా అప్రమత్తం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఆర్.గోవిందరావు, భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, రిజర్వు ఇన్స్పెక్టరు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, ఎస్సైలు పాపారావు, సూర్య కుమారి, ముక్కాం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బైక్ ఢీ కొని చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

**లక్క వరపు కోట, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మండలం లోని సంతపేట జంక్షన్ లో ఇదే గ్రామం కీ చెందిన దాసరి దేముడు అనే 70 ఏళ్ల ఉద్దుడిని ఉదయం 7.30 గంటల ప్రాంతం లో బైక్ ఢీ కొన్న ఘటనలో ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు టిఫిన్ చేసేందుకు జంక్షన్ కీ రాగా రోడ్డు దాటబోతున్న సమయం లో బైక్ హ్యాండిల్ తగిలి క్రింద పడిపోయిన వృద్ధుడిని ఎల్ కోట హాస్పిటల్ లో ప్రథమ చికిత్స చేసి అక్కడ నుంచి ఎస్ కోట తరలించారు అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలించేందుకు ప్రయత్నం చేస్తుండగా హాస్పిటల్ లోనే వృద్ధుడు మృతి చెందాడు ఇతని భార్య ఈ మధ్యనే మరణించడం జరిగింది పిల్లలు లేక పోవడం తో ఒంటరిగా జీవనం సాగిస్తున్న ఇతడిని బైక్ రూపం లో మృత్యువు కబళించడం పట్ల గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు ఈ సంఘటన ఎల్ కోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# గని బంటాతో ప్రమాదం పొంచి ఉంది ఎంపీడీఓ భాస్కర రావు.!

- తక్షణ చర్యలు తీసుకోకుంటే పరిస్థితి చే దాటి పోతుంది
- గనిబంటా ప్రమాదంపై ఎమ్మార్వో, మైనింగ్ యజమాని తో మాటలు
- చినర్వ్యాం గ్రామస్థులకు జాగ్రత్తలు చెప్పాలని కార్యదర్శికి సూచన



**మెరకముడిదాం, అక్టోబరు 27, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావితం చేసే ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు సోమవారం విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా, సింగవరం, చెల్లాపురం, గర్భాం, మెరక ముడిదాం గ్రామాలను సుడిగాలి పర్యటన జరిపారు. చెల్లాపురం పంచాయతీ చినరవ్యాం మైనింగ్ గని బంటాను పరిశీలించిన ఎంపీడీఓ తీవ్రంగా చినరవ్యాం రహదారి దుస్థితిని కళ్ళారా ! చూసినా ఎంపిడిఓ భాస్కర రావు చలించిపోయారు. ఇంతటి భయానికి వాతావరణం ఉన్నందున తుఫాను వలన ఏ క్షణమైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఏ విధమైన ప్రాణ నష్టం జరగకుండా, ముందుస్తు చర్యలకు ఉపక్రమించారు. తుఫాన్ బారిన పడకుండా ప్రజలు సురక్షంగా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సచివాలయ కార్యదర్శి గెద్ద. సంతోష్ కుమార్ కు సూచించారు. రోడ్డు వెడల్పు కోసం పక్కనున్న కంప మొక్కలు కొట్టించాలని కార్యదర్శికి అప్పగించారు. చెల్లాపురం పంచాయతీ చినరవ్యాం బి.టి రహదారి మార్గం పక్కనే "ప్రమాదం పొంచి ఉన్న గని బంటా" పరిస్థితి ని తెలుసుకొనేందుకు మండల ఇంజనీరింగ్ అధికారి హరికృష్ణకు ఫోన్లో మాట్లాడారు. దీనిపై ఎంపీడీఓ తీవ్రంగా స్పందిస్తూ, ఏ క్షణాన అయినా, గని బంటా వలన ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రహించిన ఎంపీడీఓ, పక్కనున్న మైనింగ్ యజమానితోనూ, మండల రెవెన్యూ అధికారి ఎ. సులోచన రాణి తోనూ ప్రమాద తీవ్రత పై అక్కడ నుండే మాట్లాడారు. ఈ గని బంటా చినరవ్యాం గ్రామానికి ప్రధాన రహదారి కావడం ఈ మార్గంలో ప్రయాణం చేసే వారికి భయానక వాతావరణాన్ని తలపిస్తోందన్నారు .ఏక్షణమైనా బంటాతో గ్రామస్తులకు ప్రమాదం ఉందని, అవసరమైతే "లాండ్ అక్విజన్" చేసి అయినా, రహదారి బాగుకు సత్వరం గా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు సూచన రూపంలో తమ అభిప్రాయం తెలియ చేసినట్లు తెలిసింది. అనంతరం ఎంపీడీఓ బైరిపురం, గర్భాం, గ్రామాలు ను సందర్శించి తుఫాను బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అధికారులను తుఫాను ప్రభావంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరకముడిదాం గ్రామాన్ని మండల రెవెన్యూ అధికారి ఏ. సులోచన రాణి తో కలిసి గ్రామ సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ , ఎమ్మార్వోలు "రిహాబిలిటేషనల్ సెంటర్" అనగా తుఫాను బాధితులకు పునరావాసం కల్పించే సెంటర్ ను సందర్శించారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పకడ్బందీగా ముందస్తు చర్యలు ఉండాలి

- ఎప్పటికప్పుడు కలెక్టర్ల నుండి సమాచారం తెలుసుకుంటున్న మంత్రి
- ప్రజలకు ఎప్ప టికప్పుడు ముందస్తు సమాచారం అందేలాచూడాలి
- ప్రత్యేక అధికారులతో ఎప్పటికప్పుడు తుఫాన్ ప్రభావ పరిస్థితులపై ఆరా

: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, అక్టోబరు 27, మేజర్‌న్యూస్:** మొంథా తుపాను ముప్పు ముంచుకొస్తున్న నేపథ్యంలో శ్రీకాకుళం, మన్యం, కోనసీమ జిల్లాల అధికారులతో సోమవారం ఫోన్‌ల్లో మాట్లాడారు. చేపట్టాల్సిన చర్యలపై ఆయన పలు సూచనలు జారీ చేశారు. "తుపానుపై అధికారులు అప్రమత్తం గా ఉండాలి. ఎటువంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొ నేందుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలి. అన్నిమండల, డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పా టు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఎప్ప టికప్పుడు ముందస్తు సమాచారం అందేలా చూడాలి. రోడ్లపై చెట్లు కూలితే వెంటనే తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పునరావాస శిబిరాల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలన్నారు. తాగునీటి సరఫరా పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి భోజనం ఇతర ఆహారం పానీయాలు అందించాలని ఆదేశించారు. ప్రాణ , ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులతో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడి తుఫాన్ ప్రభావ పరిస్థితులను మంత్రి పర్యవేక్షిస్తున్నారు.రక్షిత తాగు నీరు, పాలు, ఔషధాలు సమకూర్చాలి. గాలుల తీవ్రతకు విద్యు త్ స్తం భాలు పడిపోతే వెం టనే పునరుద్ధరిం చాలి మొంథా తుపాను ప్రభవావం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ప్రమత్తం చేస్తోం దని అన్నారు.వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. యంత్రాంగం సిద్ధంగా ఉన్నందున ప్రజలు ఆదోళన చెందవద్దు అన్నారు.గాలుల తీవ్రతకు విద్యు త్ స్తం భాలు పడిపోతే వెం టనే పునరుద్ధరించాలి దేశించారు.అదేవిధంగా రైతులు శాస్త్ర వేత్తల సూచనుల, మార్గదర్శికాలు పాటించాలని అన్నారు.ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృం దాలు సన్న ద్ధం గా ఉన్నాయని ప్రజలకు కావాల్సిన వసతులను పునరావాస కేంద్రాల్లో ఏర్పా టు చేశామని అన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు.

## నిర్బంధంతో థర్మల్ ఉద్యమం ఆగదు

– థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాబయోగి



**శ్రీకాకుళం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించి పోలీసు యంత్రంగానే ఉపయోగించి ఆదివాసీలను రైతులను భయభ్రాంతులకు గురి చేస్తే ప్రజా ఉద్యమాల ఆగవని థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాబ యోగి ప్రభుత్వానికి స్పష్టం చేశారు ఎనిమిది నెలలుగా ఉద్యమం నడుస్తున్న స్థానిక ఎమ్మెల్యే పవర్ ప్లాంట్ ప్రతిపాదన విరమించుకుంటున్నామని ఎందుకు ప్రకటించడం లేదని ఆయన మండిపడ్డారు సంఘీభావం తెలపడానికి వస్తున్న వామపక్ష నాయకులకు గోవిందు చాపల వెంకటరమణ హౌస్ అరెస్ట్ చేయడానికి ఆయన ఖండించారు ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తూ తాహసిల్దార్ కు ప్రజెంటేషన్ చేస్తామన్న అవకాశము ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రభుత్వం నడుస్తుందా అని ప్రశ్నించారు.

## భక్తులకు సజావుగా దర్శనం కల్పించండి

– భక్తులకు అన్నప్రసాద వితరణ

– అతి సామాన్యులకు దుప్పట్ల పంపిణీ

: ఎమ్మెల్యేగోండు శంకర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం పవిత్ర సోమవారం పర్వదినం సందర్భంగా శ్రీ శ్రీ ఉమా రుద్ర కోటేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాకుళం శాసనసభ్యులుగోండు శంకర్, ఎమ్మెల్యే కు విద్య నేర్పిన గురుతుల్యూలు ఎస్ రాధా కుమారి,ఎమ్మెల్యే మిత్ర బృందం, కోటేశ్వర స్వామివారిని దర్శించుకొని, స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి, వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. కోటేశ్వర స్వామి వారి పాలకమండలి సభ్యులు, దాతల సహకారంతో భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ పాల్గొన్నారు. కొందరు సామాన్యులకు దుప్పట్లను కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా కమిటీ సభ్యులు అందజేశారు. భక్తులకు త్రాగునీరు కల్పించి, వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలయ పాలకమండలి సభ్యులు, స్థానిక కూటమి నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుపాన్ తో ప్రజలు అప్రమత్తగా ఉండండి

– భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు



**కొత్తూరు, అక్టోబర్ 27, మేజర్ న్యూస్:** ఆగ్నేయ బంగాళా ఖాతం లో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుపాన్ గా మారి 28 తేదీ సాయంత్రం లేదా రాత్రికి కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం ఉందని వాతావరణం హెచ్చరికల కేంద్రం అంచనా వేసిన నేపథ్యం లో శ్రీకాకుళం జిల్లా ప్రజలు అత్యంత అప్రమత్తం ఉండాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు జిల్లా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. వాతావరణం హెచ్చరికల కేంద్రం సూచనలు మేరకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం,మరియు రాష్ట్ర విపత్తుల సంస్థ సూచనలను ప్రజలు తప్పక పాటించాలని అన్నారు.ముఖ్యంగా 29 తేదీ బుధవారం వరకు మత్స్య కారులు సముద్రంలోనికి వేటకు వెళ్ళరాదనీ, ముఖ్యంగా రైతులు వరికోతలు తదితర వాణిజ్య పంటలు నిలిపి వేసి,కోసిన పంటలు సురక్షిత ప్రాంతాలకు తరలించి వాటిని భద్రపరుచుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా వంశధార, నాగావళి నదుల తీర గ్రామాల లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలి వెళ్లాలని అన్నారు.ఈ విపత్కర పరిస్థితుల్లో బీజేపీ నాయకులు నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగావుండి వారికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ యంత్రాంగం తీసుకొంటున్న చర్యలకు సహకారం అందించాలని కోరారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు ప్రజలు తరలి వెళ్లాలని సిరిపురం కోరారు.




## గ్రామ కమిటీలు త్వరగతిన పూర్తి చేయాలి

: డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య



**నరసన్నపేట, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పార్టీ కార్యాలయం లో నియోజకవర్గ ముఖ్యనాయకుల అత్యవసర సమావేశం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య నిర్వహించారు . ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ గ్రామ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని వచ్చేనెల 10వ తారీఖు లోపు మండల అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు ,గ్రామ కమిటీ సభ్యులు పూర్తిచేసి నర్సన్నపేట పార్టీ కార్యాలయం కి సమర్పించాలని కోరారు . కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరికీ ఐడి కార్డు వస్తుంది అని తెలిపారు . ఈ కార్యక్రమం లో ఎంపీపీలు ఆరంగి మురళిధర్, వాన గోపి, ముద్దాడ బైరాగి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

: జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్



**నరసన్నపేట, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను ప్రభావంతో నరసన్నపేట నియోజకవర్గ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలు వీధురు గాలులకు ప్రజలంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అత్యవసర సమయాల్లో తప్ప బయట సంచరించవద్దని నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. 27,28,29 తేదీలలో" మొంథా' తుపాను" ప్రభావం తీవ్రంగా ఉంటుందనే ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రజలంతా సహకరించాలన్నారు. ముఖ్యంగా మత్స్యకార సోదరులు, తీర ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు .జనసైనికులు అంతా అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనసైనికులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి విపత్తు వల్ల ఎటువంటి నష్టం జరగకుండా ప్రజలందరూ సహకరించాలన్నారు.

## చేతిపంపు కథ.. అధికారుల చేయూతతో కంచికి....!

– నడిరోడ్డుపై మాయమైన నగ్నసత్యం





**నరసన్నపేట, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో అత్యంత రద్దీ అయిన మారుతి నగర్ కూడలి వద్ద స్థానిక ప్రజల, ప్రయాణికుల అవసరాలు తీర్చేందుకు గ్రామపంచాయతీ వేలాది రూపాయలు వెచ్చించి త్రాగునీటి చేతి పంపు గత కొన్నేళ్ళ కిందట ఏర్పాటు చేసింది. ప్రజా అవసరాలకు స్థానికులు ఈ నీటిని ఉపయోగించుకుండేవారు. గ్రామపంచాయతీ ప్రభుత్వ స్థలంలో ఏర్పాటుచేసిన ఈ మంచినీటి చేతి పంపు కులాయి నిర్వహణ గ్రామపంచాయతీ చేస్తుండేది. ఇక్కడ గ్రామపంచాయతీ మంచినీటి కొళాయి కూడా ఉండేది. కాలక్రమేనా ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందింది. కొంతమంది వ్యక్తుల కళ్ళు ఈ ప్రభుత్వ స్థలం పై పడింది. సమీప ప్రాంతంలో ఒక పెద్ద హెూటల్ ఏర్పాటయింది. హెూటల్ యాజమాన్యానికి ఈ ప్రాంతం పార్కింగ్ స్థలంగా అవసరం ఏర్పడింది. హెూటల్ నిర్వాహకులకు గ్రామపంచాయతీ పెద్దలు సహకరించారు. ఇక్కడ ఉన్న గ్రామపంచాయతీ మంచినీటి కుళాయిని, చేతి పంపును నిర్వీర్యం చేశారు. మొదటి రీపేరు పేరుతో రెండు నెలల పాటు బాగు చేయకుండా కాలయాపన చేశారు. ప్రజా అవసరాలను కనుమరుగు చేసి అక్కడనుండి చేతి పంపును లేపేశారు. ప్రజలు కొన్నాళ్లపాటు చేతి పంపు కోసం వెతికి మాయమైపోయిందని మరిచిపోయారు. ప్రభుత్వ స్థలం పార్కింగ్ స్థలంగా మారిపోయింది. ఈ ప్రాంతంలో చిన్న ఆటో స్టాండ్ కూడా ఉండేది. స్థానిక పోలీసుల సహకారంతో అక్కడున్న ఆటో స్టాండ్ కూడా కనుమరుగు చేసి మొత్తం స్థలాన్ని పార్కింగ్ స్థలం గా ఉపయోగించుకుంటున్న హెూటల్ నిర్వాహకులకు గ్రామపంచాయతీ అధికారులు తమదైన శైలిలో సహకరిస్తున్నారు. ఇలాంటి కథలు గ్రామపంచాయతీలో ఎన్నో జరుగుతున్నాయని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు..

# మొంథా తుఫాన్ తీవ్రతపై సహాయక చర్యలకు జీవీఎంసీ యంత్రాంగం సంసిద్ధం

- ప్రజల సౌకర్యార్థం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో అన్ని జనరల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



బంగాళాఖాతం లో ఏర్పడిన మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా విశాఖలో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు, కొండ వాలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారి కొరకు సహాయక చర్యలకు జీవీఎంసీ యంత్రాంగం సంసిద్ధం చేసామని,జీవీఎంసీ ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోనల్ కార్యాలయాలలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి ఫోన్ నెంబర్లను, టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజలకు అందుబాటులో ఉంచడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. అత్యవసర పరిస్థితులలో లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని జివిఎంసి అధికారులకు , జోనల్ కమిషనర్లకు కమిషనర్ అప్రమత్తం చేశారు. నగరంలోని ప్రధాన గెడ్డలు పొంగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజా ఆరోగ్య అధికారులు, మెకానికల్ ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా గెడ్డలు పొంగే ప్రాంతాలను గుర్తించి జెసిబి లను, వ్యర్థాలు తరలించే వాహనాలను సంబంధిత జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ ఇప్పటికే నగర పరిధిలో 55 పునరావాస కేంద్రాలను, ప్రజల సహాయక చర్యల కొరకు 20 క్విక్ రెస్పాన్స్ టీములను ఏర్పాటు చేసి ప్రతి జోన్లో రెండు టీమ్ లు సంసిద్ధం చేయడమైనదన్నారు. ప్రతి టీమ్ లో జెసిబి, టిప్పర్, ట్రాక్టర్, ట్రీ కట్టర్, బైలింగ్ మిషన్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. 29 జెసిబిలు, 82 స్ప్రేయర్లు, 64 ఫాగింగ్ మిషన్లు, 26 పవర్ రంపాలు, ట్రీ కట్టర్లు, 2 శక్తిమాన్, 15 జనరేటర్లు, 108 ఉపగ్రహ- కమ్యూనికేషన్ పరికరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మొంథా తుఫాన్ తీవ్రత గా ఉన్నందున లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలుగా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని, ఎటువంటి విపత్తులు సంభవించిన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిటీ ఆపరేషన్ సెంటర్ ప్రజల నుండి సమాచారాన్ని అందుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. అక్టోబర్ 30వ తేదీ వరకు 24 గంటలు సేవలకు సిబ్బందిని ఏర్పాటుచేసి కంట్రోల్ రూమ్ లో టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 కు,0891- 2507225 ఫోన్ నెంబర్ ను జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. అలాగే అన్ని జోనల్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామన్నారు. 1వ జోన్ - 08933 - 229535, 2వ జోన్ 0891 - 2715716, 3వ జోన్ 0891 - 2746314, 4వ జోన్ 0891 - 2590114, 5వ జోన్ 0891 - 2711480, 6వ జోన్ 0891 - 2753535, 7వ జోన్ 08924 - 222747, 8వ జోన్ 0891- 2735353. ఫోన్ నెంబర్లకు విపత్తుల విషయమై ఎటువంటి ప్రమాదాలు సంభవించినా ప్రజలు ఫోన్ చేయాలని కమిషనర్ సూచించారు. జీవీఎంసీ యంత్రాంగం 24 గంటలు ఈనెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు సహాయక చర్యలలో సంసిద్ధంగా ఉంటారని కమిషనర్ నగర ప్రజలకు తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావం అధికంగా ఉన్నందున గాలి వానలు వలన నగరంలోని చెట్లు, హోర్డింగులు , విద్యుత్ స్తంభాలు, శిధిలావ్యవస్థలో ఉన్న భవనాలు కూలే ప్రమాదం ఉన్నందున వాటి కింద ప్రజలు ఉండరాదని సూచించారు. జీవీఎంసీ హార్టికల్చర్, అగ్నిమాపక, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్, నీటి సరఫరా ప్రజా ఆరోగ్య భాగం, సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సంసిద్ధంగా ఉండాలని కమిషనర్ ఆయా సంబంధిత అధికారులను ఆదేశించారు. కావున నగర ప్రజలు ఎటువంటి విపత్తుల సంభవించినా ఆందోళనలకు గురికాకుండా, సహాయక చర్యల కొరకు వెంటనే జీవీఎంసీ సూచించిన కంట్రోల్ రూమ్ ల ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విల్లూరి సేవలు ప్రసంశ నీయం

- దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న టీడీపీ నేతలు విల్లూరి డాక్టర్ చక్రవర్తి,విల్లూరి తిరుమల దేవి దంపతులు అభినందనీయులని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. సోమవారం విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ 18 వ వార్షికోత్సవం,విశాఖ అర్బన్ తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను నియోజకవర్గంలో దీర్ఘకాలకంగా నెలకొన్న వెంకటేశ్వర మెట్ట సమస్యపై చక్రవర్తి అనేక విధాలుగా పోరాడారని ప్రశంసించారు. ప్రత్యేక అతిథిగా హాజరైన విశాఖ దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పెట్టిన నాటి నుంచి సుశిక్షితుడైన కార్యకర్తగా చక్రవర్తి పార్టీకి సేవలందించారన్నారు.చక్రవర్తి ని స్పూర్తిగా తీసుకుని అందరూ సేవాకార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమానికి నాయకులు అధికసంఖ్యలో హాజరైన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళల సందడి మధ్య చక్రవర్తి తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. క్లస్టర్ ఇన్చార్జ్,ఆంధ్రప్రదేశ్ గవర సాధికార సమితి సభ్యురాలు విల్లూరి తిరుమల దేవి సారధ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా సుమారు పలువురు మహిళలకు చీరలు, జాకెట్లు, పేదలకు పళ్ళు,రొట్టెలు అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేసారు.చివరిగా విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ నందమూరి వీరాభిమానిగా,చంద్రబాబు స్పూర్తిగా సుదీర్ఘ కాలం ఎటువంటి పదవులు ఆశించకుండా పార్టీ కి సేవలందించానన్నారు.దక్షిణ నియోజక పరిధి వెంకటేశ్వర మెట్ట దేవస్థానం భూ సమస్యపై సర్వే నెంబరు 1450,1261 పై అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నానని, చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సదరు సమస్యను పరిష్కరించాలని కోరారు. విశాఖలో పెండింగ్ లో పంచగ్రామాలు, సింహాచలం భూముల సమస్యలతో దీనికి ముడిపెట్టకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను ఘనంగా సత్కరించి,జ్ఞాపికలు బహూకరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ మెట్ట వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిశెట్టి శ్రీను ,తనకాల గోవింద్ , పీల రవి, కోరుబిల్లి ఆది, కోరుభిల్లి త్రినాథ్, ఎల్లపు గోపాలరావు, చిప్పాడ అప్పారావు, 33వ వార్డు బూత ప్రెసిడెంట్లు సింగంపల్లి మాధవి, పొట్నూరు మీనాక్షి, ఎల్ కనకదుర్గ, కంఠంశెట్టి భాగ్యలక్ష్మి,ఎం జ్యోతి, శ్రీ సత్య, బొడ్డేటి హిమబిందు, జి. సత్య, సాయి లక్ష్మి, వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సీనియర్ న్యాయవాది మనవేంద్ర నాథ్ రాయ్ హైకోర్టు న్యాయమూర్తి గా సోమవారం ఉదయం హైకోర్టు ప్రధాన ఛాంబర్ లో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమం కు హాజరైన బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సీనియర్ న్యాయవాది ఎస్ కృష్ణ మోహన్, విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు న్యాయమూర్తి మనవేంద్ర నాథ్ రాయ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వచ్చే నెల 12న భీమిలి జోన్ లో బహిరంగ వేలం

- జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు



**విశాఖపట్నం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 1వ జోన్ (భీమిలి జోన్) పెద్దబజారు లోని నూతనంగా నిర్మించిన వాణిజ్య సముదాయములకు నవంబర్ 12న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ ఇప్పినాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమునిపట్నం పెద్ద బజారు వద్దగల నూతనంగా నిర్మించిన వాణిజ్య సముదాయంలోని 1,2,3,4,5,7,8,9,10,11 నెంబర్లు గల 10 దుకాణాలకు జనరల్ కేటగిరీ లోనూ, అలాగే అదే వాణిజ్య సముదాయం లోని దుకాణం నెంబరు 6 ఎస్సీ కేటగిరీ లోనూ కేటాయిస్తూ 3 సంవత్సరాల కాలమునకు గుత్తకు ఇచ్చుటకు వచ్చే నెల 12న ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగునని జోనల్ కమిషనర్ తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనే వ్యక్తులు గాని, సంస్థలు గాని పూర్తి వివరాల కొరకు 1 వ జోన్ జభీమునిపట్నం జోనల్ కార్యాలయంలోని పర్యవేక్షకులను కార్యాలయం పనివేళలో సంప్రదించగలరని భీమునిపట్నం జోనల్ కమిషనర్ తెలిపారు.

# ప్రముఖ అంబేద్కర్ వాది పావనమూర్తి కన్నుమూత



**విశాఖపట్నం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రముఖ అంబేద్కర్ వాది చింతకాయల పావనమూర్తి(93) సోమవారం ఉదయం సీతమ్మధారలోని అంబేద్కర్ నగర్ లోకన్ను మూసారు. నగరంలోని రామ టాకీస్ దరి అంబేద్కర్ భవన్ ను స్థాపించిన వారిలో ఆయన ప్రముఖులు. బి. ఆర్.అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ కి సుదీర్ఘ కాలం పాటు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ సామాజిక సిద్ధాంతాన్ని విస్తృతం చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారు .సర్వ మానవ సమానత్వాన్ని కోరిన బుద్ధిజం అభివృద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రధానంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆయన చేసిన కృషి ఎంతో ఉంది.రాష్ట్రంలో బుద్ధిజం వ్యాప్తి చేయడం కోసం బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర శాఖ స్థాపించి దానికి ఆయన ప్రథమ అధ్యక్షుడిగా ఉన్నారు.డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ భవన్ ను దళిత, బహుజన ఉద్యమాల కేంద్రంగా మార్చి దళిత హక్కులు, సామాజిక న్యాయం ,రిజర్వేషన్ల పరిరక్షణ సాధన కోసం ఎంతగానో కృషి చేశారు. ఆంధ్ర యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ భాగంలో అధ్యాపకునిగా ఎన్నో సేవలు అందించారు. ఆయన మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేశారు. నేడు(అక్టోబర్28) ఉదయం10 గంటలకు నగరంలో గల కె. ఆర్. ఎం కాలనీలోని స్మశాన వాటికలో ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు దొరుకుతామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం



**ఆరిలోవ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** చినగదిలి శ్రీనాథ్ షిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం ఆలయంలో వినాయక , కుమారస్వామి,అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవ సందర్భంగా తెల్లవారుజామునుండి దేవతామూర్తులకు విశేష అభిషేకములు ఆలయ అర్చకులు నగేష్ శర్మ ,ప్రభాస్ నిర్వహించారు.ప్రతి ఏడాది మాదిరిగానే అయ్యప్ప స్వాముల కు మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని నేటి నుండి 48 రోజులు పాటు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. సోమవారం అప్పారావు ప్రథమ విరాళం తో జరిగిన అన్నదానం లో 200 మంది అయ్యప్ప స్వాములు పాల్గున్నారు.సాయంత్రం కార్తీక సోమవారం సందర్భంగా జ్యోతిర్లింగార్చన కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు,భక్తులు పాల్గొన్నారు.




## తుఫాన్ నేపద్యంలో పరవాడ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



**పరవాడ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మంతా తుఫాన్ నాపద్యంలో విద్యుత్ సరఫరా సెల్ఫోన్ టవర్స్ పనిచేయాలని ఎటువంటి అంతరాయాలు కలవకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు.కురవడంతో మండలంలో గల దీపోనంగి విద్యుత్ సబ్స్టేషన్ను పరిశీలించి అక్కడ అధికారులతో మాట్లాడారు వర్షాలు గాలుల తీవ్రత నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన వెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు మండలంలో గల అనేక సెల్ టవర్లను పరిశీలించి అక్కడ విద్యుత్ సరఫరా కంట్రాయం కలిగిన జనరేటర్లతో సెల్ టవర్లను నడిపి సెల్ ఫోన్స్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టారని అక్కడ సిబ్బందిని కోరారు. పరవాడలో గల పైడమ్మ బంధను చెరువును అధికారులతో కలిసి పరిశీలించారు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మండల స్థాయి అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు మండల స్థాయి అధికారులు గ్రామాల్లో సచివాలయ సిబ్బంది 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు . భారీ వర్షాలు నేపథ్యంలో ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ కు తెలియపరచాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో రమేష్ నాయుడు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎస్ ఈ జెడ్ కాలనీలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం

**అచ్చుతాపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గం,అచ్యుతాపురం మండలం ఎస్సీ జెడ్ కొలనీ ఎస్సీ జెడ్పంచాయతీ పరిధిలో యలమంచిలి నియోజకవర్గం, వైయస్సార్సీపీ, సమన్వయకర్త కరణం ధర్మశ్రీ,, మాట్లాడుతూ, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ, బాబు షూరిటీ మోసం గ్యారంటీ, 



గ్రామ కమిటీలు పూర్తి చేయాలి,అన్నారు గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు మరింతగా ఉత్సాహం గా ముందుకు రావాలని కోరారు రైతు బిడ్డలు విధ్యావంతులుగా ఎదగాలని మన ప్రభుత్వం లో, రైతులుకు రైతు భరోసా కేంద్రాలు ద్వారా యూరియా,ఎరువులు రైతే రాజులా చూడాలి మంచి ఉద్దేశం తో వైయస్సార్ ప్రభుత్వం పనిచెసింది అని అన్నారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరు తో మోసపూర్తిమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చెసింది అని అన్నారు,రైతులకు యూరియా సకాలంలో ఇవ్వలేని దుస్థితి లో ఉంది అన్నారు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకర్రావు, ఎంపీపీ కోనా సంధ్య లచ్చునాయుడు,కో ఆప్షన్ జడ్పిటిసి నర్మాల కుమార్ ,ఎంపిటిసి శనివాడ జువ్వాల నాయుడ, ఎంపీటీసీ లాలం శ్రీనువాసరావు, నీరుకొండ అశోక్ కుమార్, గండి నాగేశ్వరరావు, కాళ్ల రమణ,రమణ, లాలం రామకృష్ణారావు, చిట్టిబాబు, మోటూరు శ్రీకాంత్, చిట్టిబాబు పంచదార్ల చెంచు బాబు,లాలం సంజీవరావు, జాగారుప్పు శ్రీను, వియ్యప్పు కృష్ణ పాల్గొన్నారుజి అలాగే గ్రామ కమిటీలు, బాబు షూరిటీ – మోసం గ్యారంటీ, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాలు ప్రజా ఉద్యమం భాగంలో కార్యకర్తలు వైఎస్ఆర్సిపి విద్యార్థులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి అభిమానులు కుటుంబ సభ్యులు, మహిళాలు, యూత్, బారీ సంఖ్యలో ఆభిమానాలు, కార్యాకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తీర, ముంపు ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తత

- తుఫాను పునరావాస క్రేంద్రాలలో మౌళిక సదుపాయలు కల్పించాలి
- మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి
- ప్రాణ, ఆస్థి నష్టం కలుగకుండా రక్షణ చర్యలు చేపట్టాలి
- ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందాలు సిద్ధం

: తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 27, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను కారణంగా ప్రభావితమయ్యే తీర, నదీపరివాహక మరియు ఇతర ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్ ఆదేశించారు. మొంథా తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యలు, ఏర్పాట్లపై సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జిల్లాకలెక్టరు విజయ కృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా లతో కలిసి జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్ శాఖల వారీగా చేసిన ముందస్తు ఏర్పాట్లను అడిగి తెలుసుకొని, అదనంగా చేపట్టవలసిన పనులగూర్చి ఆదేశాలు జారీచేసారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాను 28వ తేది మద్యాహ్నం నాటికి తీరం దాటే అవకాశం ఉందని, తుఫానుకు ప్రభావితమయ్యే తీరప్రాంత, నదీపరివాహన గ్రామాలు, ప్రాంతాలను గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి వారి కార్యస్థానంలోనే ఉండాలని, తుఫాను ముందస్తు రక్షణ చర్యలలో అశ్రద్ధ వహంచే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ అత్యవసరవిధులలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని కూడా వినియోగించుకోవాలని తెలిపారు. నిత్యావసర సరుకులు ముందుగానే ఆయాగ్రామాలకు తరలించాలని, సురక్షిత ప్రాంతాలలో నిల్వచేసుకోవాలన్నారు. ప్రతి పునరావాస కేంద్రానికి ఇంచార్జి అధికారిని నియమించాలని, ప్రతి కేంద్రంలోను ఆహారం, మంచినీరు, కరెంటు, చిన్నపిల్లలకు పాలు, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, మెడికల్ టీం సిద్ధంగా ఉండాలని, పారిశుద్యం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. రోడ్లపై చెట్లు పడిపోతే వెంటనే తొలగించి, రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలని రోడ్లుభవనాలు, పంచాయతీరాజ్, పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అదనపు కరెంటు స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు, సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉంచుకొవాలని, ఎక్కడైనా కరెంటు స్థంబాలు విరిగిపోతే వెంటనే మార్చాలని, విద్యుత్ పునరుద్దరణ చేయాలని తెలిపారు. సమాచారం అంతరాయం కలుగకుండా సెల్ టవర్లు వద్ద జనరేటర్లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన డీజిల్ నిల్వచేసుకోవాలన్నారు. జలాశయలు, చెరువులలో నీటి ప్రవాహం నిరంతరం పర్యవేక్షించాలని, గండ్లు పడేందుకు అవకాశం గల గుర్తించిన ప్రాంతాలలో తక్షణచర్యలు తీసుకొనుటకు అవసరమైన ఇసుక బస్తాలు, ఇతర మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. రిజర్వాయర్లు నుండి నీటిని విడుదల చేసినప్పుడు ముందుగానే సమాచారం అందించాలని, దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పొంగిపొర్లే వాగులు, వంకలను ప్రజలు దాటకుండా నిరోధించాలని సూచించారు. మత్స్యకారులు చేపలవేటకు సముద్రంలోనికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హై రిస్కుగల, వారంరోజులలో ప్రసవం జరిగే గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులకు తరలించాలని, గర్భిణిలు, బాలింతలకు ముందుగానే పౌష్టికాహారసరుకులు అందించాలని వైద్య ఆరోగ్య, శిశుసంక్షేమ అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్యసేవలకు జిల్లా ఆసుపత్రిని సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులందరూ ఎల్లవేలలా అందుబాటులో ఉండాలని, 104, 108 వాహనాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం ప్రస్తుతం పాయకరావుపేటలో సిద్ధంగా ఉందని, మరొక ఎన్.డి.ఆర్.ఎఫ్. బృంధం జిల్లా కేంద్రంలో సిద్ధంగా ఉందని అవసరాన్నిబట్టి మోహరించడం జరుగుతుందని తుఫాను జిల్లా ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో తీసుకున్న ముందస్తు చర్యలను, పునరావాస కేంద్రాల ఏర్పాట్లను తుఫాను జిల్లా ప్రత్యేక అధికారికి వివరించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# టిడిఆర్ నోటిఫికేషన్ రద్దుచెయ్యాలి

- నిర్వాసితుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కే లోకనాథం డిమాండ్

**అచ్చుతాపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం–అనకాపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు, ఇళ్లు పోయిన బాధితులకు ఏపి హైకోర్టు ఆదేశాల ప్రకారం 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని అనకాపల్లి టు అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితుల సంఘం సదస్సు నిర్యాహించడం జరిగింది . ఈ సందర్భంగా నిర్యసితిలు సంగం నాయకులు కె లోకనాధం మాట్లాడుతూ విఎంఆర్డిఎ ద్వారా బాధితులకు టిడిఆర్లు ఇవ్వాలన్న ఆలోచన ఇప్పటికైనా ప్రభుత్వం విరమించుకోవాలని టిడిఆర్ వ్యతిరేకపోరాటంలో పాల్గొన్న, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతోంది. బాధితుల ఐక్యపోరాటంలో ఇది తొలి విజయం. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నగదు చెల్లించే వరకు ఈ స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతోంది. ప్రభుత్వం భేషజాలకు పోకుండా నగదు చెల్లింపులకు తక్షణ చర్యలు చేపట్టాలని. టిడిఆర్లకు వ్యతిరేకంగా అనకాపల్లి టు అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితుల సంఘం ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించడంతో పాటు బాధితులకు జరుగుతున్న అన్యాయంపై హైకోర్టును (పిటిషన్ నెంబరు 27890/2025) ఆశ్రయించింది. టిడిఆర్లు ఇవ్వడానికి విఎంఆర్డిఎ జారీచేసిన నోటిఫికేషన్ రద్దుచేస్తూ ఈ నెల 14న హైకోర్టు ఆదేశించింది. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం బాధితులకు నగదు చెల్లించే వరకు పట్టుదల ప్రదర్శించాలి. టిడిఆర్ విలువలో సగం ధర కూడా రావడంలేదని అనుభవాలు చెబుతున్నాయి. జివిఎంసి పరిధిలోని టిడిఆర్లు తీసుకున్న అనేకమంది అవసరాలకు అమ్ముకోలేక అనేక ఇబ్బందులుపడుతున్నారు. వాస్తవ ధర కంటే తక్కువకు అమ్ముకుంటున్నారు. ఈ పరిస్థితులు అచ్యుతాపురం–అనకాపల్లి రోడ్డు విస్తరణ బాధితులకు రాకుండా అప్రమత్తం కావాలి. రాజకీయ పార్టీలకు అతీతంగా ఐక్యమై నష్టం కలిగే టిడిఆర్ల వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు



కావాలి. భూమి భాధితుల మనోభావాలను గౌరవించి ప్రభుత్వం నడుచుకోవాలి. భయపెట్టే చర్యలు మానేసి బాధితులకు నగదు చెల్లింపులు ప్రారంభించాలి. టిడిఆర్లకు తాము అంగీకరించేదిలేదని గతంలో చెప్పిన మాట మళ్లీమళ్లీ చెప్పాలి. నగదు చెల్లించకుండా స్థలాలు, ఇళ్లు, భూములు అప్పగించేదిలేదని ప్రభుత్వ చెవులు చిల్లులుపడేలా నినదించాలి. పూలింగ్ కు అంగీకరించని అమరావతి రైతులకు చట్టం ప్రకారం పరిహారం ఇస్తామని ప్రభుత్వం ముందుకొచ్చినట్లే, ఇక్కడ టిడిఆర్ లు వద్దన్న రోడ్డు బాధితులకు నిర్ణయించిన ప్రకారం నగదు జమచేయాలి. డబ్బులు లేకే టిడిఆర్ లు జారీచేస్తున్నట్లు ప్రభుత్వం మోసపూరిత మాటలు చెబుతోంది. ఈ మాటలు నమ్మకుండా నికరంగా నగదు చెల్లించే వరకు పోరాడాలి. నగదు చెల్లించే వరకు స్థలాలు, ఇళ్లు వదిలిపెట్టబోమని చెప్పాలి. బాధిత రైతులకు నగదు చెల్లింపు జరిగే వరకు నిర్వహించే పోరాటంలో అనకాపల్లి టు అచ్యుతాపురం రోడ్డు విస్తరణ బాధితుల సంఘం అండగా వుంటుంది. పోరాటంలో ముందుభాగాన వుంటుందని తెలియజేస్తున్నాం. బాధితుల ఏకమై నగదు చెల్లింపు సాధన వరకు ఇదే ఐక్యత తో పోరాడాలని సదస్సులో పిలుపునివ్వడం జరిగింది . ఎస్ బ్రహ్మాజీ అధ్యక్షతన జరిగిన సదస్సులో నిర్వాసితుల సంఘం నాయకులు జి కోటేశ్వరరావు, కన్వీనర్ ఆర్ రాము, కో కన్వీనర్ రామ సదాశివరావు, కర్రి అప్పారావు ,గని శెట్టి సత్యనారాయణ , నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.




## నది పరివాహిక ప్రాంతాల్లో అధికారులు పర్యటన

**పాలకొండ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో పాలకొండ డి.ఎస్.పి ఎం రాంబాబు, తహసీల్దార్ రాధా కృష్ణమూర్తి,ఎంపీడీవో వివి రంగారావు, సిఐ, ఫైర్ సిబ్బంది తదితరులు గోపాలపురం,అన్నవరం, చిన్నమంగళాపురం, గొట్టమొంగలాపురం తదితర గ్రామాలను సందర్శించారు వరద పరిస్థితి తెలుసుకున్నారు ప్రజలకు అప్రమత్తం చేశారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని



వీఆర్వోలను పంచాయతీ కార్యదర్శులు కు తహసీల్దార్ ఆదేశించారు.అదేవిధంగా ఫైర్ సిబ్బంది తో మాక్ డ్రిల్లు కూడా నిర్వహించారు

## కంట్రోల్ రూమ్ లో పరిస్థితిని సమీక్షించిన ఎంపీడీవో పైడితల్లి

- సిబ్బందికి సూచనలు సలహాలు అందజేసిన ఎంపీడీవో పైడితల్లి
- గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి



**గరుగుబిల్లి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మొందా తుఫాన్ కారణం గా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిస్థి తిని సమీక్షించారు.తుఫాన్ కారణంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సిబ్బంది పాండ్రంకి శ్రీనివాసరావు, బెంకిలి శ్రీనివాస రావు, ఎన్ కులశేఖర్ ,గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్,అలజంగి శ్రీకాంత్, డాకోజు సూర్యప్రభాకర్, గంట రామినాయు డు తదితర సిబ్బం దికి ఎంపీడీవో పైడితల్లి తగు సూచనలు సలహాల ను అందజేశారు.తుఫాను హెచ్చరికల నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరి షత్ అభివృద్ధి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులను అప్రమ త్తం చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. నాగావళి నది పరివా హక ప్రాంతం పరిధిలోని ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్య దర్శులు అప్రమత్తంగా ఉండి, ఇరిగేషన్ అధికారులను సంప్రదిస్తూ పైనుంచి వచ్చే నీటి ప్రవాహము మరియు దిగువకు విడుదల చేసే నీటి ప్రవాహ వివరాలను తెలుసు కుని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ అధికారులకు సమాచారం అందించాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి సూచించారు.తుఫాన్ కారణంగా ఏగ్రామంలోనైనా విద్యుత్ స్తంభాలు విరిగిపడిన, ఇల్లు కూలిన, చెట్లు కూలిన తక్షణమే మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాల రావు గ్రామ పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మరియు ప్రజలను కోరారు.

## ప్రజలు అవసరం అయితేనే బయటకు రండి

- పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాద్




**పాలకొండ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ప్రజలందరు అత్యవసరం అయితే నే బయటకు రావాలని పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాద్ అన్నారు.సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఆయన విలేకరుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫానుపై అధికారులను అప్రమత్తం చేశామని ఆయన తెలిపారు. రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. కురుపాం, సీతంపేట, గుమ్మలక్ష్మీపురం కొండ ప్రాంతాల్లో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. రానున్న రెండు రోజులు మంగళవారం, బుధవారం వీపరితమైన గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్త గా వుండాలన్నారు.డివిజన్ లో 45 పునరావాసం కేంద్రాలు ఏర్పాటు చేసామని, వాటి లో మంచి ఆహారం, త్రాగు నీరు తో పాటు అన్ని సౌకర్యం లు కల్పిస్తున్నామన్నారు.మట్టి ఇళ్ల లో నివాసం వుండే వారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో వుండాలన్నారు.మీ ప్రాంతం లో ఎమైనా మెందా తుఫాన్ వలన ఇబ్బందులు ఉంటే పంచాయతీ కార్యదర్శి, వి ఆర్ ఒ, పోలీస్ కు సమాచారం అందించాలన్నారు.అలాగే తుఫాన్ వలన ఆరోగ్య సమస్యలు రాకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు.

## కోట్ల రూపాయలు ఆదాయం ఉన్న ఆలయానికి నాలుగు లైట్లకు టికానా లేదా..?




**మక్కువ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** కోట్లాది రూపాయలు ఆదాయాన్ని ఆర్జించే ఉత్తరం ఆంధ్రాలోనే ఎంతో ప్రఖ్యాతగాంచిన పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి వనం గుడి ఆలయ ప్రాంగణంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసుకునేందుకు కూడా టికానా లేని పరిస్థితి దాపురించింది. నాలుగు అంటే నాలుగు లైట్లు వనం గుడి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయండి మహాప్రభో.! అని ఆలయ అధికారులను భక్తులు వేడుకున్నప్పటికీ , స్పందించే నాదుడే కరువయ్యారు. రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తింపు పొందిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయాల దీన స్థితి కళ్ళముందే కనిపిస్తుందనడానికి ఇదే నిదర్శనం.! పేరు గొప్ప.. ఊరు దెబ్బ.! అన్న సామేతలా... శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయాల పరిస్థితి నెలకొంది. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసుకోలేని అద్వానమైన స్థితిపై భక్తులు , గ్రామస్తులు మండిపడుతున్నారు. నాలుగు లైట్లు మహా అయితే వేయి రూపాయల నుండి 1200 రూపాయలు మాత్రమే అవుతాయి. ఈ మాత్రం ఖర్చుకు కూడా ఆలయ అధికారులు ఎందుకు వెనకంజ వేస్తున్నారో తెలియడం లేదు. కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని అధిక మంది భక్తులు , అయ్యప్ప స్వాములు , శివ స్వాములు వేకువ జామున పుణ్య గడియల్లో అమ్మవారిని దర్శించుకునేందుకు వనం గుడికి అధిక సంఖ్యలో వెళుతున్నారు. ఈ నేపథ్యంలో గుడిలో మినహా ఆలయ ప్రాంగణంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రాంగణం అంతా అంధకారం అలమకుంది. బీటీ రోడ్ నుండి అమ్మవారి గుడి వరకు నిర్మించిన సిసి రోడ్డు వెంబడ ఆలయం వరకు నాలుగు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఉన్నాయి. ఏర్పాటు చేసి ఉన్న విద్యుత్ స్తంభాలకు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తే అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. అంతేగాక ఈ నాలుగు లైట్లు ఏర్పాటు చేయడం వల్ల ఆలయం కూడా విద్యుత్ లైట్లు కాంతులతో కొంత ఆకర్షణయంగా కనిపిస్తుంది. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ లైట్లు లేకపోవడంతో మందు బాబులకు కూడా అనవుగా తయారైంది. వనం గుడి పరిసరాలన్నీ మందు బాబులు తాగి విడిచిపెట్టిన కాళీ మద్యం సీసాలే దర్శనమిస్తున్నాయి. కాళీ మద్యం సీసాలు పగిలిపోయి వనం గుడి పరిసరాల్లో ప్రమాదకంగా పడి ఉన్నాయి. ఈ చర్యలను నియంత్రించేవారు కరువయ్యారు.ఈ విధమైన ఆకృత్యాలను కొంతవరకైనా నియంత్రంచాలంటే.? విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు కోరుతున్నారు.

### కంపు కొడుతున్న మరుగుదొడ్లు

వనం గుడి ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఓ సంస్థ నిర్మించిన మరుగుదొడ్లు కనీస నిర్వహణ లేక కంపు కొడుతున్నాయి. అమ్మవారి దర్శనానికి వచ్చిన మహిళా భక్తులు అత్యవసర పరిస్థితిలో మరుగుదొడ్లకు వెళ్లేందుకు కూడా వీలుకాని పరిస్థితిలో మరుగుదొడ్లను గాలికి వదిలేసారు. మరుగుదొడ్లన్నీ చెత్తాచెదారాలతో , మల, మూత్ర వ్యర్థాలతో నిండిపోయాయి. రానున్న రోజుల్లో కూడా మరలా మరుగుదొడ్లను ఉపయోగించుకోవడానికి పనికిరాని విధంగా తయారు చేసేసారు. గుడిలో కొలువైన అమ్మవారిని అలంకరించడం కాదు.? పరిసరాలు కూడా అందుకు అణువుగా ఉంచుకోవాల్సి బాధ్యత అధికారులపై ఉందని పలువురు విమర్శిస్తున్నారు.? వనం గుడి ఆవరణలో గల మరుగుదొడ్లు నిర్వహణపై మహిళా భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో కనీసం మరుగుదొడ్ల నిర్వహణ కూడా సక్రంగా లేకపోవడం శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఆలయంలో కొంతమంది వ్యక్తులు పెత్తనం చెలాయిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వనం ప్రాంగణంలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి , అక్కడ ఉన్న మరుగుదొడ్లను వినియోగానికి అణువుగా నిర్వహణ చేపట్టాలని భక్తులు గ్రామస్తులు కోరుతున్నారు.

### వాటర్ ట్యాంక్ పై పిచ్చి మొక్కలు

శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో పరిసర పరిశుభ్రత పై ఎంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారో అని చెప్పడానికి ఇది ప్రత్యేక నిదర్శనం. వనం గుడి ఆవరణలో నిర్మించిన మరుగుదొడ్లు , స్నానపు గదులు షెడ్డు పై వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ట్యాంక్ పై పిచ్చి మొక్కలు మొలిచి చెట్లు గా తయారవుతున్నాయి. అయినా ఆలయ అధికారులకు , సిబ్బందికి కనిపించకపోవడం విశేషం.! పరిసరాల పరిశు భ్రత పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్న , అవేవి శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో ఆచరణ యోగ్యం లోకి రాకపోవడం విశేషం. పరిసరాల పరిశుభ్రత లో భాగంగా ఆలయ పరిసరాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు , కాళీ మద్యం సీసాలు తొలగించే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## పెద్దూరు రక్షిత మంచినీటి పథకంలో క్లోరినేషన్

- సర్పంచ్ నారాయణమ్మ,ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు - పూర్తి స్థాయిలో త్రాగునీరు నిల్వ...కార్యదర్శి బంటు అప్పారావు

**గరుగుబిల్లి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** బంగాళా ఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని రక్షిత మంచినీటి పథకంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నారా యణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడుల ఆధ్వర్యంలో సోమ వారం క్లోరినేషన్ చేయించడం జరి గిందని గ్రామపంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు తెలిపారు. ప్రస్తు తం తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇల్లు నుంచి బయటకు రావద్దని ఆయా వీధులలోని ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామ పంచా యతీ పరిధిలోని ఆయా వీధులలో నీరు నిల్వ ఉండకుండా ఉండేలా సర్పంచ్ నారాయణమ్మ, ఉప సర్పంచ్ ఎల్లమనాయుడుల ఆధ్వ ర్యంలో తగు చర్యలు చేపట్టడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి అప్పారావు తెలిపారు. అదే విధంగా త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా ఉండేలా రక్షిత మంచినీటి పథకాల్లో పూర్తి స్థాయిలో త్రాగునీరు. నిల్వ చేయడం జరిగిందన్నారు. రక్షిత మంచినీటి పథకం,మంచి నీటి బోరు బావుల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టాల్సి ఉందని తెలిపారు.రక్షిత మంచినీటి పథకాల పరిసరాలతో పాటు, మంచినీటి బోరుబావులు సమీపంలో బ్లీచింగ్ వేయించామని కార్యదర్శి అప్పారావు పేర్కొన్నారు.



# తుఫాన్ కారణంగా పూడిమడకలో ఎమ్మెల్యే విజయ్ కుమార్ మండల అధికారులు పర్యటించారు

**అచ్చుతాపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ కారణంగా సోమవారం పూడిమడక మత్స్యకార గ్రామం సముద్ర తీరమును శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సందర్శించి తుఫాన్ ఎంత మేరకు ఎఫెక్ట్ అవుతుందో అని సంబంధిత అధికారులతో చర్చించి మత్స్యకారులుకు ఏ విధమైన నష్టం జరగకుండా ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు మత్స్యకారులు ఈ మూడు రోజులు కూడా సముద్రంలో చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు! వేట సామాగ్రి తెప్పలు వలలు ఇంజన్లు వగైరా సామాన్లు భద్రపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వపరంగా ఏ విధంగా సహాయ సహకారాలు అందించాలో అన్ని విషయాలు సంబంధించిన రెవెన్యూ ఫిషరీస్ మరియు ఇతర డిపార్ట్మెంట్ అధికారులతో చర్చించడం జరిగింది తుఫాన్ ప్రభావం ఎక్కువైతే అలలు గాలులు ఎక్కువ అయితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పూడిమడక హై స్కూల్ మరియు తుఫాన్ సెంటర్ భవనంలో సిద్ధంగా ఉంచి వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది! ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పూడిమడక జనసేన పార్టీ సీనియర్ నాయకులు జాతీయ మత్స్యకార సంఘ జిల్లా ఉప అధ్యక్షులు ఎరిపల్లి కిరణ్ మరియు టీడీపీ గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు కూటమి నాయకులు.అధికారులు ఎం ఆర్ ఓ జి. సత్యనారాయణ.ఎం డి ఓ చిన్నరావు పూడిమడక సెక్రటరీ అధికారులు వి ఆర్ ఓ అధికారులు పాల్గొన్నారు.



# గిరిజన గర్భిణీని అతి కష్టం మీద మైదాన ప్రాంతానికి తరలింపు



**రావికమతం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** తుఫాన్ నేపథ్యంలో గిరిజన గ్రామానికి చెందిన గర్భిణిని అతి కష్టం మీద కొత్తకోట పిహెచ్సికి సోమవారం తీసుకొచ్చారు. పక్కా రహదారి సౌకర్యం లేని రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ నేరేడు బంద గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన తంబేలి రచ్చో నవంబర్ 1న ప్రసవం అవుతుందని ఆరోగ్యశాఖ అధికారులు లెక్క కట్టారు.. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఈ గర్భిణీ ని హుటాహుటిన మైదాన ప్రాంతానికి తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆరోగ్య సిబ్బందిని వెంటబెట్టుకొని జడ్ జోగంపేట వరకు వాహనం మీద ఆపై నాలుగు కిలోమీటర్లు జారు బురదలో నడిచి నేరేడు బంద చేరుకున్నారు. ప్రసవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కల్పిస్తామని గర్భిణీ రచ్చో కు తెలియజేశారు. ఆమె ఇంటి వద్ద ఉంటానని పిహెచ్సికి రానని భీష్మించు కూర్చుంది. వివిధ రకాలుగా ఆరోగ్య సిబ్బంది డిప్యూటీ ఎండిఓ నచ్చచెప్పి కాన్పుకు పిహెచ్సి కి వచ్చేందుకు గర్భిణీ ని ఒప్పించారు . నిండు గర్భిణి అయినప్పటికీ రహదారి సౌకర్యం లేకపోవడంతో నాలుగు కిలోమీటర్లు నడిచి జోగంపేట చేరుకుంది. అక్కడి నుంచి ఆటోలో కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆమె ప్రసవం అయ్యేవరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది కంటికి రెప్పలా చూసుకోవాలని డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి ఆదేశాలు జారీ చేశారు.

# దక్షిణేశ్వర స్వామిని దర్శించుకున్న

### : ఎమ్మెల్యే విజయ్ కుమార్



**మునగపాక, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన దక్షిణేశ్వర స్వామి ని సోమవారం స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ దర్శించుకున్నారు, ఆలయ ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు, కార్తీక మాసం తొలి సోమవారం స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, సూరిశెట్టి పరమేశ్వరరావు, కోయిలాడ దశావతారం, మల్ల వరాహ నర్సింగ్ రావు, డ్రీమ్స్ నాయుడు,సూరిశెట్టి శివ, కాండ్రేగులనుక అప్పారావు, సూరిశెట్టి రాము, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### : ప్రత్యేక అధికారి వినయ్ చందు

**అచ్యుతాపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక మండలాల ప్రత్యేకాధికారి వినయ్ చంద్ తెలిపారు. ఆదివారం అచ్యుతాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 28, 29 తేదీల్లో మంత తుఫాన్ నేపథ్యంలో ఎమ్మార్వో సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వినయ్ చంద్ మాట్లాడుతూ 28వ తేదీ రాత్రి విశాఖ,కృష్ణ మధ్య కాకినాడ దగ్గరగా తీరం దాటే అవకాశంఉండడంతో ప్రజలు ఇళ్లల్లో సురక్షితంగా ఉండాలని కోరారు. అధికారులు నదీపరివాహక ప్రాంతాల్లో పర్యటించి కాలువలు, చెరువులు గండికొట్టకుండా ముందస్తు చర్యలు తీసుకోవా లని సూచించారు. అత్యవ సర పరిస్థితులు తలెత్తితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. శిథిలావస్థకుచేరిన ఇళ్లలో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని కోరారు. శి?థి లావస్థకు చేరిన ప్రభుత్వభవనాల వైపు ఎవరినీ అనుమతించవద్దని సూచించారు. చెరువులను పర్యవేక్షించి, కట్టలు తెగే పరిస్థితి ఉత్పన్నమైతే, తీసుకోవలసిన జాగ్ర త్తలను వివరించారు.



# ఆశా వర్కర్ల మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



**నర్సీపట్నం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** సోమవారం నర్సీపట్నం లో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్స్ 26 జిల్లాల నుండి 300 మంది ఆశా కార్యకర్తల జిల్లా నాయకులు మహాసభకు హాజరుకానున్నారని, ఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు దిశా, నిర్దేశం చేయనున్నారని.ఆశా కార్యకర్తలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని. కనీస వేతనాలు అమలు కావడం లేదని, గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెరగక ఇబ్బందులు పడుతున్నారని. వచ్చే జీవితంలో అధిక భాగం ప్రయాణాలకే ఖర్చు పెట్టాల్సి వస్తుందని, పని భారం విపరీతంగా పెరిగిందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా కార్యకర్తలను పెంచాలని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని రాజకీయ వేధింపులు ఎక్కువవుతున్నాయని వీటిని అరికట్టాలని, ఆశా వర్కర్లకు భద్రత కల్పించాలని రానున్న కాలంలో మరిన్ని పోరాటాలు రూపొందించుకొనుటకు జరుగు ఈ మహాసభను ప్రజలందరూ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి .సత్యవతి జిల్లా ఆఫీస్ బేరర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన టిడిపి నాయకులు



**పాయకరావుపేట, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను నేపథ్యంలో పాయకరావుపేట తాండవ నది పరివాహక ప్రాంతాలలోని లోతట్టు ప్రాంతాలైన చాకలి పేట,కర్ణం గారి వీధి,వీవర్స్ కాలనీ లో టిడిపి నాయకులు పర్యటించారు. అక్కడ పునరావాస కేంద్రాలను పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, పెదిరెడ్డి చిట్టిబాబు,గొర్రెల రాజబాబు,వల్లా విలియం కేరి,ముజ్జూరి నారాయణరావు,పెదిరెడ్డి శ్రీను,గూటూరు శ్రీను,జూరెడ్డి ప్రసాద్,తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు, వేములపూడి అప్పారావు,ముంజులూరి దుర్గాప్రసాద్,ఆది రాజన్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# పొగరహిత ప్రత్యామ్నాయాలు ఆరోగ్య మెరుగు పై దృష్టి సారించిన టెక్నోవేషన్-25

**విశాఖపట్నం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ (పిఎంఐ) ఇటీవల దుబాయ్‌లో టెక్నోవేషన్ ఈవెంట్‌ను నిర్వహించింది. వినూత్న పొగ-రహిత ప్రత్యామ్నాయాలను వినియోగించుకోవడం ద్వారా గ్లోబల్ సౌత్‌లో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంపై ఇది దృష్టి సారించింది. ధూమపాన రేట్ల తగ్గుదలను వేగవంతం చేసేందుకు, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడటానికి ఆవిష్కరణ, సైన్స్, సాంకేతికత శక్తివంతమైన సాధనాలుగా ఎలా పనిచేస్తాయో ఈ కార్యక్రమంలో ప్రధానంగా చర్చించారు. సంప్రదాయ సిగరెట్లతో పోలిస్తే హానిని తగ్గించేందుకు తయారు చేసిన, వైజ్ఞానికంగా రుజువైన, దహన-రహిత ప్రత్యామ్నాయాల ద్వారా పొగ-రహిత భవిష్యత్తు అందుబాటులో ఉందని ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ (పిఎంఐ) కార్యనిర్వాహకులు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ సిఈఓ జాసెక్ ఓల్జాక్ మాట్లాడుతూ, "సిగరెట్లు ఎప్పుడూ సులభమైన లేదా ఏకైక ఎంపిక కాకూడదు. ప్రత్యేకంగా పొగ రహిత సాంకేతికత అందుబాటులో ఉన్న ప్రపంచంలో, ఇది అలా ఉండకూడదు అన్నారు. నేడు, ధూమపానం చేసే కొందరికి మెరుగైన ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉండగా, మరికొందరికి ఎంపికలు లేకుండా మిగిలిపోయారన్నారు. కొన్ని దేశాలు మాత్రమే ధూమపానాన్ని నిర్మూలించే భవిష్యత్తును కోరుకుంటున్నాయని చెప్పారు.



# తుఫాను కారణంగా అప్రమత్తమైన జిల్లా పోలీసులు

**నర్సీపట్నం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ కారణంగా ఏర్పడిన నీటి ప్రవాహ అడ్డంకులను తొలగించిన పోలీసులు మరియు ప్రభుత్వ అధికారులు – జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. తుఫాను ప్రమాదకరంగా ఉంటుందని హెచ్చరికలు జారీ చేయడంతో జిల్లా ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడకూడదని పోలీసులకు పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించి ప్రజలకు నష్టం జరగకుండా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు వర్షాల కారణంగా నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న చోట్ల పోలీసు అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు.నాతవరం మండలం గన్నవరం మెట్ట వద్ద, తునినర్సీపట్నం ప్రధాన రహదారి ఎర్రిగడ్డ సమీపంలోని కల్వర్ట్ కింద నీటి ప్రవాహాన్ని అడ్డుకున్న రెండు తాటి చెట్లను గుర్తించి, నాతవరం పోలీసులు మరియు మండల అధికారుల పర్యవేక్షణలో ఆర్%ఉ%బి జేఈ గారి సహకారంతో జేసీబీ సాయంతో తొలగించారు. అలాగే, సబ్బవరం మండలం ఆదిరెడ్డి పాలెం వద్ద సబ్బవరం నుంచి గుల్లెపల్లి రహదారిపై ఉన్న కల్వర్ట్ వద్ద నీటి ప్రవాహం అడ్డంకులు ఏర్పడిన



నేపథ్యంలో, సబ్బవరం ఇన్‌స్పెక్టర్ జి.రామచంద్రరావు గారు సిబ్బందితో కలిసి వెంటనే స్పందించి ఆ అడ్డంకులను ప్రొక్లైన్ తో తొలగించారు. తుఫాన్ నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నారని ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ తెలిపారు.

# కె. ఎం పాలెంలో సత్యసాయి శత జయంతి ఉత్సవాలు



**దేవరాపల్లి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** కలియుగంలో నామస్మరణ మాత్రమే మనల్ని పునీతం చేస్తుందని శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు అన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని కేఎం పాలెం గ్రామంలో సోమవారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 100 పాటల భజన కార్యక్రమం జరిగింది. తదనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసేవయే రామసేవయని ,పల్లె సేవయే పరమాత్ముని సేవయని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ సిహెచ్ వి రవిశంకర్, పెంటారావు, ఆదిరెడ్డి చిన కన్నబాబు, రామారావు, శ్రీరామ్మూర్తి, జగన్నాథం, సూర్యం, మహిళా సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# డాక్టర్ నాయుడుకు భార్య వియోగం



– అంత్యక్రియలకు హాజరైన ప్రజానీకం



**దేవరాపల్లి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కొప్పుల వెలమ మాజీ బోర్డు డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలనాయుడు భార్య అరుణకుమారి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె పార్థీవ దేహాన్ని మాజీ డిప్యూటీ సీఎం, వైయస్సార్ పార్టీ రాష్ట్ర సలహా సంఘ సభ్యులు బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జడ్పిటిసి కర్రి సత్యం, సర్పంచులు సబ్బవరపు పెంటమ్మ మాలి బాబు, చింతల వెంకటరమణ, చల్లా లక్ష్మీ నాయుడు, ఆవు గడ్డ కన్నతల్లి, ఆదిరెడ్డి వరలక్ష్మి, దాడీ జగన్, గంధం రామకృష్ణ, వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరదపురెడ్డి లలిత నాయుడు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, రావికమతం మండల టిడిపి పార్టీ పరిశీలకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ,టిడిపి నాయుడు సీనియర్ నాయకులు ఎల్లేటి కరుణాకర్ రావు (నాయుడు), సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు డి వెంకన్న, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ, గండి పడాల అప్పలరాజు, బూడి రవి కుమార్, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు, కమిటీ సభ్యులు, మండలంలోని వైయస్సార్ పార్టీ ఎంపిటిసిలు, కార్యకర్తలు సందర్శించి నివాళులర్పించారు. డాక్టర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె అంత్యక్రియలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మునగపాకలో నవంబర్ 3 న సోలాల మహోత్సవం



**మునగపాక, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మునగపాక మండల కేంద్రమైన మునగపాకలో నవంబరు 3న సోలాల మహోత్సవం నిర్వహించుటకు గోడ పత్రికను స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆవిష్కరించారు, కార్తీక మాసంలో రెండవ సోమవారం నిర్వహించబోయే సోలాల మహోత్సవం పార్టీలకతీతంగా ప్రజలందరూ ఐక్యమత్యంగా ని రహించుకోవాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ అన్నారు, ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, జిల్లా జనసేన ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆడారి శ్రీకాంత్, కాండ్రేగుల పరదేశి రావు, సూరిశెట్టి అప్పలనాయుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాస్ రావు,మా ఊరి రాజు,మా ఊరు మల్లేశ్వరరావు,ఎల్ఐసి నాగేష్, తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై

– ప్రభుత్వ అధికారులతో మాట్లాడుతున్న కొణతాల రామకృష్ణ

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావంపై ప్రభుత్వ అధికారులతో మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఈ రోజు స్థానిక రింగురోడ్డు లో గల జనసేన పార్టీ కార్యాలయం నుండి ఫోన్ లో మాట్లాడారు.తుఫాన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన సహాయక చర్యలు, గాలులు బలంగా వీచే సమయంలో చెట్లు పడిపోతే వెంటనే తొలగించే వ్యవస్థ, ప్రజలకు సాధ్యమైనంత మేరకు విద్యుత్ అంతరాయం లేకుండా వెంటనే మరమ్మతులు చేసేలా అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలి అని అన్నారు, శారదా పరివాహక ప్రాంతంలో ఉండే ప్రజలను ఎప్పటికి అప్పుడు నది ప్రవాహం యొక్క ఉధృతి మేరకు అప్రమాత్తం చేయాలని సూచించారు, 30 వ తేదీ వరకు అధికారులు ఎవరు సెలవులు తీసుకోకుండా ఈ కష్ట సమయంలో ప్రజలకు కావాల్సిన అన్ని సహాయక చర్యలు చేపట్టాలి అని కోరారు.



# పునరావాస్ కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ , ఎస్పీ



**పరవాడ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో గల ముత్యాలమ్మపాలెంలో ఏర్పాటుచేసిన తుఫాను పునరావాస కేంద్రం (సైక్లోన్ రిలీఫ్ సెంటరు) ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, ఎస్.పి. తుహిన్ సిన్హా, వీరితోపాటు ఎంపీడీవో రమేష్ నాయుడు తదితరులు ఉన్నారు.


# సబ్ జైలు సందర్శించిన జిల్లా జడ్జి సన్యాసినాయుడు

**నర్సీపట్నం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సబ్ జైలును జిల్లా సీనియర్ జడ్జి సన్యాసినాయుడు. నర్సీపట్నం సీనియర్ డివిజన్ జడ్జి సియాజ్ ఖాన్ మరియు.నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు. ఇతర పోలీసులు అధికారులు తో కలిసి నర్సీపట్నం సబ్ జైల్ ను సందర్శించి ఖైదీలతో సమావేశం నిర్వహించారు. ఖైదీలకు అందుతున్న ఆహారము వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ గోవర్ధనగిరి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**మునగపాక, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంథ తుఫాన్ ప్రభావం వల్ల రాబోయే భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమంతంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు, నియోజకవర్గంలో ఉన్న అధికారులంతా, పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు, సచివాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అన్ని డిపార్ట్మెంట్లు అధికారులు, ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు తుఫాన్ వల్ల సంభవించే విపత్కర పరిస్థితిలను ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగం సిద్ధ%శీ%గా ఉందని ఎమ్మెల్యే విజయకుమార్ తెలిపారు, ఈ రెండు రోజులు ప్రజలవరు బయటికి రావద్దని, ఇంటి వద్ద ఉండేలాగా చూసుకోవాలని, అధికారులకి కూడా సహకరించాలని అన్నారు,అన్ని మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్, పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసామని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్అన్నారు.



# తాండవ ప్రాజెక్టు వద్ద అధికారులు ముందస్తు జాగ్రత్తలు

**- దిగువ ప్రాంతానికి 937 క్యూసెక్కులనీటిని వదులుతున్న అధికారులు**



**నర్సీపట్నం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** తుఫాను కారణంగా తాండవ ప్రాజెక్టు అంచనాలకు మించి పూర్తిస్థాయి నీటిమట్టం రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రమాదాల సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా అధికారులు ప్రయత్నాలు మొదలుపెట్టారు .తాండవ జలాశయం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 380 అడుగులు గాను ప్రస్తుతం 377.80 అడుగులు ఉన్నది. ఇన్ ఫ్లో 220 క్యూసుక్కులుగా ఉంది. వాతావరణ దృష్టిలో ననుసరించి ముంతా తుఫాన్ సమీపిస్తున్న నేపథ్యంలో ముందుస్తు జాగ్రత్తగా జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు స్పిల్ వే ద్వారా అవుట్ ఫ్లో 937 క్యూసెక్కుల నీరు నదిలోనికి విడిచిపెట్టడం జరుగుతుందని డి ఈ అనురాధ తెలిపారు. మరింత నీటిమట్టం పెరుగుతున్న కొలది మిగిలిన గేట్లు ద్వారా దిగువనకు మరింత నీరు విడిచిపెట్టడం జరుగుతుందని తెలియజేస్తూ నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ అధికారులు కోరారు.

# అనకాపల్లి జిల్లాలో 74 తుఫాను పునరావాస కేంద్రాలు ఏర్పాటు

**: కలెక్టర్ విజయ్ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 27 , మేజర్‌న్యూస్:** లజిల్లాలో 74 తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు . తుఫాను తీవ్రత తగ్గి సాధారణ పరిస్థితిలో ఏర్పడే వరకు పునరావాస కేంద్రాలు పని చేస్తాయని తెలిపారు పునరాశి కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలు ఇప్పటికే కల్పించామని అన్నారు ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు అక్కడ ఉన్నవారికి అందించడం జరుగుతుందని అన్నారు చిన్నపిల్లలకు పాలు అందించే సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. నిరంతరం పురవ కేంద్రాలలో ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు ప్రతి పునరావాస కేంద్రంలో ప్రత్యేకంగా వైద్య శాఖ సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని అన్నారు. జిల్లాలో పునరావాస కేంద్రాల వివరాలను తెలుపుతూ చోడ వరం మండలంలో 4, యలమంచిలి మండలంలో 1, సబ్బవరం మండలంలో 2, పరవాడ మండలంలో 3, మాడుగుల మండలంలో 2, నక్కపల్లి మండలంలో 10, గొలుగొండ మండలంలో 1, చీడికాడ మండలంలో 2, మాకవరపాలెం మండలంలో 1, కశింకోట మండలంలో 2, దేవరాపల్లి మండలంలో 2, అచ్చుతాపురం మండలంలో 2, అనకాపల్లి మండలంలో 1, మునగపాక మండలంలో 3, నాతవరం మండలంలో 2, ఎస్. రాయవరం మండలంలో 5, కె.కోటపాడు మండలంలో 2, రోలుగుంట మండలంలో 1, నర్సీపట్నం మండలంలో 3, బుచ్చెయ్యపేట మండలంలో 2, కోటఉరట్ల మండలంలో 3, రావికమతం మండలంలో 4, రాంబిల్లి మండలంలో 5, పాయకరావుపేట మండలంలో 11 పునరావాసకేంద్రాలు పనిచేస్తున్నాయని అన్నారు. కేంద్రాలలో నిరంతరం ఉండేలా సిబ్బందిని నియమించామని తెలిపారు.



# తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు వరద ముంపు బాధితులకు అండగా నిలవాలి

**- రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు**




**అచ్చుతాపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు యలమంచిలి నియోజకవర్గ నాయకులు మరియు ప్రజలు మొంథా తుపాన్లో తీసికోవలసిన జాగ్రత్తలు ఈ క్రింద తెలిపియున్నారు.

- **వర్షం, గాలులు వీసేటపుడు చెట్లు,శిథిలావస్థలో ఉన్న ఇళ్ల లో ఉండకూడదు**
- **చిన్నపిల్లలు చెరువులు, గెడ్డలు దగ్గరకు వెళ్లకూడదు**
- **తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దు**
- **కరంటు లేకపోతే, కొవ్వతులు, టార్చి లైట్లు, సిద్ధం చేసికోవాలి**
- **నిత్యావసర వస్తువులు, వంట గ్యాస్ అవసరం మేరకు సమకూర్చి కోవాలి**

తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండవలెను,మరియు తగు సహాయక చర్యలలో పాల్గొనవలెను. అత్యవసర సహాయం కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ ప్రగడ నాగేశ్వరావు 8885188899. తెలుగుదేశం పార్టీ కార్యాలయం 8885408778. యలమంచిలి రూరల్ అధ్యక్షులు 7013117238(ఇత్తంశెట్టి సన్యాసినాయుడు).యలమంచిలి పట్టణ అధ్యక్షులు 8978763969(గొర్లి శివన్నారాయణ మూర్తి).రాంబిల్లి మండల అధ్యక్షులు 7394812345(లాలం శ్రీ భరత్) 9866226639 పెంటకోట విజయ్ మీరు అందుబాటులో ఉంటారని తెలుగుదేశం పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త మరియు రహదారుల అభివృద్ధి చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు.

# పరవాడ శివాలయంలో తొలి సోమవారం ఘనంగా శివదర్శనం



**పరవాడ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా స్థానిక మల్లికార్జున స్వామి దేవాలయం భక్తులతో కళకళలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకోవడానికి తరలివచ్చి, “ఓం నమః శివాయ” నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకం, అలంకరణలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల – పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు పైల శ్రీనివాసరావు భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్తీక మాసం భక్తి, ఆరాధనలకు ప్రతీక. ఈ పవిత్ర సోమవారం రోజున స్వామివారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలప్రదం. భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని, పరవాడ ప్రాంతం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను” అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**: సుందరపు విజయ్ కుమార్**



**అచ్చుతాపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** జిల్లాలో రేపు 27నుంచి 29 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేయడంతో ప్రాణ ఆస్తి నష్టాలు తలెత్తకూడదని ఉద్దేశంతో ప్రభుత్వ రంగం ముందస్తు చర్యలు చేపడుతున్నారు ముఖ్యంగా 28 అర్ధరాత్రి లేదా 29వ తెల్లరు జమున తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు.బి కావున ముఖ్యమైన సమాచారం ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలు,రాబోయే రెండు రోజుల్లో తుఫాను ప్రభావం ఉంది కావున (27 నుండి 29 వరకు) మట్టి ఇల్లు,పూరి గుడాశాల్లో ఉండేవారు, చిన్న చిన్న వాగులు దాటడం,చెట్లు కింద ఉండడం,చేపల వేటగాని, వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలని కోరుతున్నా ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి వెళ్ళద్దని అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి సమస్య వచ్చిన తెలియజేయాలని కోరుతున్నా ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరిగిన సమాచారం తెలుపగలరాని కోరుతున్నాను

# మోంథా తుఫాన్ నేపథ్యంలో సైక్లోన్ సెంటర్లలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన

**: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**పరవాడ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మోంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామంలోని సైక్లోన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ తో పాటు పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ , పరవాడ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.సైక్లోన్ సెంటర్‌లో తుఫాన్ సమయంలో ప్రజలను సురక్షితంగా తరలించడానికి, అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సహాయక చర్యల సమన్వయం తదితర అంశాలపై ఎస్పీ అధికారులతో సమీక్ష నిర్వహించి, తగిన సూచనలు చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల భద్రతను నిర్ధారించాలన్నారు. పునరావాస కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు అధికారులను కోరారు.

# చోడపల్లిలో ఘనంగా అయ్యప్ప స్వామి పీఠం పూజలు



**అచ్చుతాపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామంలో ఉన్నటువంటి సీతారాముల వారి ఆలయంలో మాల వేసిన గురుస్వాములు లావేటి లీల మోహన్‌రావు పట్నాలభీమేశ్వరరావు కాకి అవతారం కాకి శంకర్ నూకరాజు గురుస్వాములు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్నటువంటి సీతారాముల వారి ఆలయంలో మాల వేసిన స్వాములందరిని కలిపి స్వామి వారి పీఠం ఏర్పాటు చేశారు. ప్రతిరోజు వేగుజామునుండి పూజ కార్యక్రమం జరుగుతుంది. సాయంత్రం పూజలు భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలతో చేయడం వలన గ్రామములో పండగ వాతావరణం నెలకొంది. గురు స్వాములు కార్యక్రమంలో పడి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు అదేవిధంగా అయ్యప్ప స్వామి గురు స్వాములు కార్యక్రమంలో పడి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు అదేవిధంగా అయ్యప్ప స్వామి పీఠంస్వాములు ఘనంగా నిర్వహిస్తున్నారు

# తుఫాను ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందాం

**– ప్రజా ప్రతినిధులు, అధికారులు అందుబాటులో ఉండాలి**

**: ఎంపీపీ అనూష దేవి, ఎంపీడీవో సీతామహాలక్ష్మి**



**చింతపల్లి, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని (మొంథా తుఫాన్) ప్రభావాన్ని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఎదుర్కో వలసిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. సోమవారం వారు మాట్లా డుతూ అల్పపీడన ద్రోణి ప్రభావం కారణంగా అటు వాతావరణశాఖ, ఇటు ప్రభుత్వం సూచిస్తున్న జాగ్రత్తలను పాటించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తుఫాన్ ప్రభావం తో ఎక్కడ, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఇప్పటికే ప్రతి ఒక్కరిని అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. వారపు సంతలకు వెళ్లే సమయంలో ప్రజలు వాగులో , వంకలు దాటే సాహసం చేయవద్ద న్నారు. అత్యవసర సమయం లో బయటకు రావాలంటే టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించి మాత్రమే బయటకు రావా లన్నారు. ఈదురు గాలులు, ఎడతెరిపి లేని వర్షం కారణం గా అటవీ ప్రాంతంలో ఏ ఒక్కరికి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాలలో ప్రజాప్రతినిధులు, అదే క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

# మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– చౌడుపల్లి సర్పంచ్ లలిత, పంచాయతీ కార్యదర్శి విజయశాంతి**



**చింతపల్లి, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్ర మత్తంగా ఉండాలని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత, పంచాయతీ కార్యదర్శి ఆర్ విజయశాంతి అన్నారు. సోమవారం వారు మాట్లా డుతూ అల్పపీడన ప్రభావం కారణంగా ఈదురు గాలులు, భారీ వర్షాలతో విపత్కర పరిస్థితులు చోటు చేసు కోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# అప్రమత్తంగా ఉండండి

**: శాసనసభ్యులు గొండు శంకర్**



**శ్రీకాకుళం, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో శ్రీకాకుళం నియోజకవర్గం ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ కోరారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 28,29 తేదిల్లో ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వర్షాలతో పాటు, సముద్రం కూడా అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని కోరారు. అదేవిధంగా రైతులు ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు. అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. విద్యుత్, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో పరిస్థితులపై అధికారులతో ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. సహాయక చర్యల కోసం బృందాలు కూడా సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో శ్రీకాకుళం కంట్రోల్ రూమ్ 08942-240557 ను సంప్రదించాలని కోరారు.

# అప్రమత్తంగా ఉండండి

**: శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నరసన్నపేట నియోజకవర్గం ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి గారు కోరారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 28,29 తేదిల్లో ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వర్షాలతో పాటు, సముద్రం కూడా అల్లకల్లోలంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని కోరారు. అదేవిధంగా రైతులు ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు. అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. విద్యుత్, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో పరిస్థితులపై అధికారులతో ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. సహాయక చర్యల కోసం బృందాలు కూడా సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో శ్రీకాకుళం కంట్రోల్ రూమ్ 08942-240557 ను సంప్రదించాలని కోరారు.

# తుపాను నేపథ్యంలో ప్రజలులి అప్రమత్తంగా ఉండాలి

**: మాజీ ఎమ్మెల్యే శంభంగి**



**బొబ్బిలి, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** మొంథా తుఫాన్ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారు. అలాగే నాయకులు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 28వ తేదిన (మంగళవారం) అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో తలపెట్టిన ర్యాలీని మొంథా తుఫాను కారణంగా నవంబర్ 4 వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.

# ఎర్రవరం జలపాతం రహదారి మూసివేత



**చింతపల్లి, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రభుత్వము, వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల మేరకు మండలంలోని ప్రజలు అప్రమత్త మయ్యారు. ఈ క్రమంలో పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన ఆంధ్ర కశ్మీర్ లోని పర్యాటక ప్రాంతాలకు వెళ్లే రహదారులను తాత్కాలికంగా కంచెలు కట్టి ఆ ప్రాంతాలకు వెళ్లే పర్యాటకులను నిలువరించారు. ఇందులో భాగంగా మండలంలోని ఎర్రవరం జలపాతానికి పర్యాటకుల రాకపోకలను నియంత్రించేందుకు ఎర్రవరం గ్రామస్తులు కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో వీస్తున్న ఈదురు గాలులు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యగా జలపాతాల వద్ద కంచె ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాబోవు రెండు రోజులపాటు కురిసే వర్షాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్థానికులు తెలిపారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్టు కార్పోరేట్ దిష్టిబొమ్మ దగ్ధం



**అరకులోయ, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** హైడ్రో పవర్ ప్రాజెక్టు కార్పోరేట్ దిష్టిబొమ్మను ఆదివాసీలు సోమవారం తగలబెట్టారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిపుణుల కమిటీతో సమావేశమవ్వడాన్ని నిరసిస్తూ గిరిజనులు పెద్ద యెత్తున నినాదాలు చేస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్టు కార్పోరేట్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిపుణుల కమిటీతో పాడేరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సమావేశమవుతున్నట్టు సమాచారం అందుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధులు, గిరిజనులు నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను అగ్నికి ఆహుతి చేశారు. అరకులోయ మండలం,బస్కీ పంచాయతీకి చెందిన మారుమూల గ్రామం దేవరాపల్లిలో హైడ్రో పవర్ ప్రాజెక్టు కార్పోరేట్ దిష్టిబొమ్మను దగ్ధం చేయగా, లోతేరు,ఇరిగాయి,బూర్జ, వేంగడ,పైనంపాడు, పెదలబుడు పంచాయితీల పరిధిలోని హైడ్రో పవర్ ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల్లో గిరిజనులు నినాదాలతో కూడిన నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పొద్దు. బాలదేవ్,ఎస్.కొండలరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిపుణుల కమిటీతో సమావేశం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గిరిజన చట్టాలు,హక్కులు,పెసా గ్రామసభలకు వ్యతిరేకంగా హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఏ రకమైన చర్యలు చేపట్టబోమని ప్రకటించిన కలెక్టర్ డి పి ఆర్ నివేదిక కోసం సమావేశం ఏర్పాటు చేయడం తగునా? అని వారు ప్రశ్నించారు. ఆదివాసులను జల సమాధి చేయడం కోసమే నిపుణులతో సమావేశమైనట్టు తెలుస్తోందన్నారు. గిరిజనుల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టేందుకు ముందుకు వస్తే ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని గిరిజనులు వ్యతిరేకిస్తుంటే అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదివాసులకు రెచ్చగొట్టే కవ్వింపు చర్యగా డి పి ఆర్ రిపోర్టు కోసం నిపుణులతో సమావేశమై మాట తప్పడాన్ని బాధ్యత గల అధికారికి తగదంటూ పొద్దు. బాలదేవ్,ఎస్.కొండలరావు తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధులు బురిడి. దశరథ్,కిల్లో. రామన్న, కిల్లో. కమల,మాణిక్యం, రామారావు,లచ్చిందర్,కొర్రా. స్వామి,సురేష్ కుమార్, కృష్ణంరాజు, బురిడి. నరసింహారావు,రామచందర్, అప్పలనాయుడు,సింహాద్రి, గెన్ను జగన్నాథం, శ్రీనివాసరావు,గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన రూ.లక్ష గృహ లబ్ధిదారులకు చెల్లించాలి



**అరకులోయ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ఆదిమ జాతి గిరిజనుల(పి వి టి జి)గృహ నిర్మాణాలకు పెంచిన లక్ష రూపాయలు వెంటనే చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు, సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి.చిన్నబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నివాస గృహాలు నిర్మిస్తున్న ఆదిమ జాతి గిరిజన లబ్ధిదారులు పెంచిన నిధులు విడుదల చేయాలని కోరుతూ సుంకర మెట్ట గ్రామ సచివాలయ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. గృహ నిర్మాణాలకు సంబంధించిన అదనపు నిధులు విడుదల చేయడంలో సంబంధిత అధికారులు జాప్యం చేస్తుండడం పట్ల పి వి టి జి లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నేత,సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి.చిన్నబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక్కొక్క గృహ నిర్మాణానికి రెండు లక్షల 39 వేల రూపాయలు మంజూరు చేస్తోందన్నారు.అయితే ఆ నిధులను వెచ్చించి గృహ నిర్మాణాలు పూర్తి చేయడం సాధ్యం కావటంలేదని ఆయన చెప్పారు.ఈ నేపథ్యంలో జన్మన్ పథకం ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావడానికి అదనపు నిధులు మంజూరు చేసి పేద ఆదిమ గిరిజన జాతి కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించడంతో ఒక్కొక్క ఇల్ల నిర్మాణానికి లక్ష రూపాయలు వంతున పెంచుతున్నట్టు ప్రకటించిందన్నారు.ఆదిమ గిరిజన జాతి లబ్ధిదారుల విజ్ఞప్తి మేరకు పెంచిన లక్ష రూపాయలు ఇంతవరకు మంజూరు చేయకపోవడంతో గృహ నిర్మాణాలు అర్థాంతరంగా నిలిచిపోయి ఉత్సవ విగ్రహంలా దర్శనమిస్తున్నాయని ఆయన తెలిపారు.ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద పీవీటిజి గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న ప్రకటన అమలు కావడంలేదని ఆయన చెప్పారు.ఈ పథకం కింద గ్రామాల్లో 10 రకాల అభివృద్ధి పనులు చేపట్టవలసి ఉండగా, నేటికీ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మొదలుపెట్టలేదని ఆయన తెలిపారు.ఇప్పటికైన గ్రామాల్లో మధ్యలో నిలిచిపోయిన గృహాల నిర్మాణాలను పూర్తిచేసేందుకు పెంచిన లక్ష రూపాయలు మంజూరు చేయించడంతోపాటు గ్రామాల్లో పది రకాల అభివృద్ధి పనులు చేపట్టే విధంగా పాలకులు,అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గెమ్మెలి.చిన్నబాబు కోరారు. అనంతరం సుంకరమెట్ట గ్రామ సచివాలయ కార్యదర్శికి లబ్ధిదారులు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, గృహ లబ్ధిదారులు పి.నాని బాబు,పి.రంజిత్,కొర్రా. చిట్టిబాబు,కొర్రా.సింహాచలం. దావీదు,రాజశేఖర్, ఆనందరావు,బాబురావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# భీంపోలు పాఠశాల విద్యార్థి మరణం పై దర్యాప్తు జాప్యం

**అనంతగిరి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం బింపోలు గిరిజన ఆశ్రమ (బాలికల )పాఠశాలలో కొత్తూరు గ్రామపంచాయతీ చీడివలస గ్రామానికీ చెందిన సమరెడ్డి అంజలి, తండ్రి రవి,తల్లి కుమారి ని వారం రోజుల నుంచి ఆరోగ్యం బాగోలేదని తెలిసి వాళ్ల బంధువులు గత శనివారం పాఠశాలకు వెళ్లి వార్డెన్ రూపావతి ని విద్యార్థినికు,ఆరోగ్యం బాగా లేనందున హాస్పటల్ తీసుకెళ్తామని పర్మిషన్ ఇవ్వాలని కోరారు. అందుకు వార్డెన్ పర్మిషన్ ఇవ్వకపోవడంతో బంధువులు గొడవపడి మరి విద్యార్థిని హాస్పిటల్ తరలించారు.విద్యార్థుల ప్రాణం ను కాపాడవలసిన, %ఎవీ%, వార్డెన్ నిర్యలక్ష్యం వల్ల, హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటూ విద్యార్థిని మరణించిందనీ, పలువురు గ్రామస్తులు స్కూలు హెచ్ఎం మరియు వార్డెన్ తో సంప్రదింపులు జరిపి సెటిల్మెంట్ చేశారని. పలువురు ఆరోపిస్తున్నారు .విద్యార్థిని మరణమునకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని. విద్యార్థిని యొక్క తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ఈ విద్యార్థిని మరణం పై దర్యాప్తు చేయాలని పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పలువురు గ్రామ పెద్దలు ఆరోపిస్తున్నారు



# అరకులోయ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్



**అరకులోయ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఇక్కడి పోలీసులు సోమవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు.వారోత్సవాల ముగింపుకు ముందు రోజు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పోలీసుల విధులు,బాధ్యతలు,ఆయుధ పరికరాల వినియోగం,పోలీసు చట్టాలు,శిక్షలు,నేర పరిశోధన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం, ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేయడం,ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పోలీసులు, వాహన చోదకులను అప్రమత్తం చేయడం వంటి కార్యకలాపాలను పోలీసులు చేపట్టారు.ఈ సందర్భంగా అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి, స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు విడివిడిగా విలేకరులతో సోమవారం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అమిత్ బ్రదర్ ఆదేశాల మేరకు “మొంథా”తుఫాన్ పై ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. బంగాళాఖాతంలో “మొంథా” తుఫాన్ అలజడి సృష్టిస్తున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని వర్గాల ప్రజలను కోరినట్టు వారు చెప్పారు.పర్యాటకులు గిరిజన ప్రాంతంలోని జలపాతాలను సందర్శించకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు.రానున్న మూడు రోజులు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉన్న దృశ్య జలపాతాల సందర్శనకు దూరంగా ఉండాలని పర్యాటకులను కోరినట్టు సిఐ ఎల్.హిమగిరి,ఎస్సై జి. గోపాలరావు తెలిపారు.కాగా! “మొంథా”తుఫాను గిరిజన ప్రాంతం వైపు దూసుకు వస్తున్న తరుణంలో పోలీసులతో పాటు పలు ప్రభుత్వశాఖల అధికారులు, గిరిజన ప్రజా ప్రతినిధులు బాధ్యతగా మునుపెన్నడూ లేని విధంగా ప్రజలను అప్రమత్తం చేయడం విశేషం.

# రైవాడను పరిశీలించిన అధికారులు




**దేవరాపల్లి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మెంతా తుఫాన్ కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పి. లక్ష్మీదేవి, ఎస్ ఐ వి. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. రైవాడ జలాశయాన్ని తహసిల్దార్ , సబ్ ఇన్స్పెక్టర్ తో పాటు ఇరిగేషన్ డి ఈ సత్యం నాయుడు సోమవారం పర్యవేక్షించారు. తుఫాన్ ప్రభావం కారణంగా జలాశయం పరిసర ప్రాంతాలలోకి ఎవరు రావద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా జలాశయం వద్ద అధికారులు ప్లెక్సీ ఏర్పాటు చేశారు. చేపల వేటకి, స్నానాలకి ఎవరు జలాశయంలోకి దిగువద్దని సూచిస్తూ హెచ్చరికలు జారీ చేశారు.

# భక్తిశ్రద్ధలతో శివాలయాలులో అభిషేకాలు పూజలు

**అచ్చుతాపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మండలంలో కొండకర్ల గ్రామంలో వెలిసియున్న ఉమా జగదీశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం తొలి సోమవారం అవడంతో భక్తులు వేకువ జామ్ నుండే బారులు తీరారు స్వాములు భవానీలు మహిళలు అధిక సంఖ్యలో సోమవార్ని దర్శించుకున్నారు వేద పండితులు స్వామివారికి పాలభిషేకాలు చేశారు.



# అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

## : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**దత్తిరాజేరు, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంతా” తుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. మండలంలో సోమవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో ముందస్తు చర్యలో భాగంగా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖాధికారులుతో రివ్యూ నిర్వహించి పలు సూచనలు చేశారు. తుఫాన్ నేపథ్యంలో అధికారులకు అందిన ఆదేశాలు సమాచారంపై మండల ప్రత్యేక అధికారి టి విమల రాణి ని ఆరా తీశారు. అలాగే గజితునగరం, బొండపల్లి,గంట్యాడ జామి, మండల పరిషత్తు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ అన్ని శాఖల మండల స్థాయి,గ్రామ సచివాలయ స్థాయి అధికారులను అప్రమత్తం చేసి ముందస్తు చర్యలు చేపట్టాలని, తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. తుఫాన్ తీవ్రత దృష్ట్యా రానున్న రెండు రోజులు అత్యవసర పరిస్థితుల్లో మినహా ప్రజలు బయటికి వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, తగు వసతులు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి శ్రీధర్ రాజా, ఎంపీడీవో రాజేంద్ర కుమార్, ఇన్చార్జ్ తాసిల్దార్ రవి కిరణ్ పలు శాఖాధికారులు, టిడిపి మండల అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ పెద్దింటి మోహన్ రావు, టిడిపి నాయకులు బోడ సింగి సత్తిబాబు, వంగపండు కృష్ణమూర్తి నాయుడు, బెజవాడ బంగారు నాయుడు, మజ్జి మహేష్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్తిరెడ్డి లక్ష్మి, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# పునరావాస కేంద్రాలను పరిశీలించిన బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు

**బొబ్బిలి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** “మెంతా” తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు నష్ట నివారణ చర్యల్లో భాగంగా బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో గల వివిధ ప్రాంతాలను బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు సందర్శించారు . ఈయన తో పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి, తహసీల్దార్ ఎం శ్రీను పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో 24 గంటల పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా ఫోన్ నెంబర్: 9989817042 కు సంప్రదించాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సచివాలయం పరిధిలో సచివాలయ సిబ్బందితో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయబడ్డాయని తెలియజేశారు.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ వారితో లోతట్టు ప్రాంతాలను పరిశీలించి, నీరు నిలిచిపోయేటటువంటి ప్రాంతాలను పురపాలక సంఘ కార్మికులు మరియు జెసిబి లతో నీటిని మళ్లించే చర్యలను చేపట్టారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను సందర్శించి అక్కడున్న ప్రజలకు మరియు భవన యజమానులకు ఆయా భవనాలను ఖాళీ చేయాల్సిందిగా సూచనలు జారీ చేశారు.పట్టణ పరిధిలో అయ్యప్ప ఐటిఐ మరియు పాత బొబ్బిలి వద్ద గల శ్రీ వెంకటేశ్వర మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ నందు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని తెలియజేశారు.త్రాగునీటికి ఇబ్బంది లేకుండా భోజరాజపురం ప్రధాన నీటి సరఫరా కేంద్రం వద్ద జనరేటర్ ను ఏర్పాటు చేశామని మరియు అవసరమైన చోట త్రాగునీటి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయబడతాయని తెలియజేశారు.శానిటేషన్ కు ఆటంకం ఏర్పడకుండా పూర్తిస్థాయి సిబ్బంది, వాహనములు, పవర్ కటింగ్ మిషన్లు, బాబ్ కాట్ మరియు జెసిబి మొదలగు యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇల్లు విడిచి బయటకు రావద్దని మరియు వర్షాల దృష్ట్యా పట్టణ పరిధిలో గల ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాల్సిందిగా ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి తెలియజేశారు.



## రీజినల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌కు ఎంపికైన

# కె.కె.ఆర్. గౌతమ్ విద్యార్థులు





**ఆనందపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మ్యాథమెటిక్స్ టీచర్స్ అసోసియేషన్ (ఇండియా) ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైర్స్ ఇన్ మ్యాథమెటిక్స్ ( ఐ ఓ క్యూ ఎం ) పరీక్షల్లో కె.కె.ఆర్. గౌతమ్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరచారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 2వ స్థాయి రీజినల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ ( ఆర్ ఎం ఓ ) కు అర్హత సాధించినట్లు ఆ విద్యాసంస్థ డీన్ శ్రీ శేషుబాబు తెలిపారు. 10వ తరగతి బోని షాలిని ( సీఈవో విభాగం), బండారు జశ్వంత్ ( సి ఓ విభాగం) విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ మ్యాథ్స్ హెచ్.ఓ.డి. శ్రీ కె.వి.ఆర్. మూర్తి ప్రిన్సిపాల్.. ఫిజిక్స్ హెచ్.ఓ.డి. శ్రీ కె.వి.ఆర్. , కెమిస్ట్రీ హెచ్.ఓ.డి. శ్రీ వేణుగోపాల్ అభినందించారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకతతో ఈ విజయాన్ని సాధించారని వారు పేర్కొన్నారు. రాబోయే ఆర్ ఎం ఓ పరీక్షల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## తుఫాన్ నేపథ్యంలో గంభీరం రిజర్వాయర్ను మండల ప్రత్యేక అధికారి కె.రామారావు పరిశీలన

**అనందపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంతా తుఫాను ప్రభావంతో జిల్లా అధికారులకు ఆదేశాల మేరకు తుఫాను విధుల్లో భాగంగా మండల పరిధిలోని గంభీరం రిజర్వాయర్ ను సోమవారం మండల ప్రత్యేక అధికారి కె. రామారావు విస్తృతంగా పరిశీలించారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, రిజర్వాయర్ పరిసర ప్రాంతాల పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించారు. బోని గ్రామంలో ప్రత్యేక అధికారులతో పాటు అనందపురం సీఐ వాసు నాయుడు, ఎస్సై శివ,పలు కాలనీలు సందర్శించారు. అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడి ముంపు ప్రమాదం ఉన్న గ్రామాల వివరాలు, రహదారి స్థితి, డ్రెయిన్లు మరియు నీరు నిల్వ ప్రాంతాలపై సమాచారం సేకరించారు. అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచించారు. వర్ష ప్రభావం నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు అధికారులు సమావేశం నిర్వహించారు. పరిశీలన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కె .రామారావు తాసిల్దార్ శ్రీనుబాబు, ఎలక్ట్రికల్ ఏఈ అప్పలనాయుడు, తహసీల్దార్ శ్రీనుబాబు, ఎంపీడీఓ జానకి, ఇరిగేషన్ ఏఈ, ఎన్ మహేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అవినాష్, సర్వేయర్, వీఆర్వో రంభ, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## మొంత తుఫాను కారణంగా మండల ఆఫీసులో ప్రత్యేక అధికారి కే రామారావు ఆధ్వర్యంలో అధికారులకు సూచనలు



**ఆనందపురం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం లో సోమవారం మండల ప్రత్యేక అధికారి గారు కె రామారావు గారి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో మండల అధికారులతో తుఫాన్ కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందుజగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు మంచినీటి సౌకర్యం కరంట్ లేని సమయం లో జనరేటర్ తో అన్ని మంచినీరు ట్యాంక్ లలో నీటిని నింపాలని అన్ని మంచినీటి ట్యాంక్ లలో క్లోరినేషన్ చెయ్యమని, అలాగే చెరువు గట్టులు తెగిపోతే సహాయక చర్యలు చేయు నిమిత్తం ఇసుక బస్తాలు రెడీ చెయ్యమని, అలాగే పంట పొలాలు మునిగిపోతే రైతులకు అందుబాటులో ఉండాలని, ప్రతీ సచివాలయంలో హెల్ప్ లైన్ నంబర్లుపెట్టి అత్యవసర పరిస్థితి లో వీఆర్వో నంబర్లు లు,పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయం సుబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రజలకు అనారోగ్యం కలగకుండా చర్యలు తీసుకోవలసిందిగా అందరికి ఆదేశించడం జరిగింది... ఈ కార్యక్రమంనకు ఎంపీడీవో డాక్టర్ జానకి , తహసీల్దార్ శ్రీను బాబు రెవిన్యూ సుబ్బంది, ఇరిగేషన్ ఏఈ ఎలక్ట్రికల్ ఏఈ అప్పలనాయుడు , మెడికల్ ఆఫీసర్స్ పాల్గొనడం జరిగింది.

# లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**-తక్షణ చర్యలు చేపట్టేందుకు జీవీఎంసీ అధికారులు సిద్ధంకండి**
**-నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**





**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

మొంథా తుఫాన్ ప్రభావం వలన ప్రజలకు ఎటువంటి ప్రాణ, హస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు తక్షణమే చేపట్టాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆఫరేషన్ సెంటర్ ను, తదుపరి బీచ్ రోడ్ లో కోస్టల్ బ్యాటరీ వద్ద తీరాన్ని, అచ్చయ్యమ్మపేట లోని జీవీఎంసీ పాఠశాల లో ఏర్పాటుకు సిద్దం చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించిన అనంతరం జీవీఎంసీ ఉన్నతాధికారులతో తన చాంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ ముందుగా జీవీఎంసీ సిటీ ఆఫరేషన్ సెంటర్ సందర్శించి స్క్రీన్ పై వర్షాల ప్రాంతాలను వీక్షించి జీవీఎంసీ అధికారులకు, అన్ని జోన్ల కమిషనర్లకు, ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు దిశగా అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ పలు సూచనలు చేసారు.తదుపరి బీచ్ రోడ్ లోని కోస్టల్ బ్యాటరీ వద్ద తీరాన్ని పరిశీలించిన అనంతరం లోతట్టు ప్రాంత ప్రజల కొరకు అచ్చయ్యమ్మపేట జీవీఎంసీ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని 4వ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుతో కలిసి పరిశీలించి వారికి పలు ఆదేశాలనిచ్చారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. నగరంలో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. చెట్లు కూలే ప్రమాదం ఉన్నందున హార్టికల్చర్ అధికారులు అవసరమయ్యే పనిముట్లతో పాటు సిబ్బంది తో సిద్ధంగా ఉండాలన్నారు. హోర్డింగులు, శిథిలావ్యవస్థలో ఉన్న భవనాలు కూలే ప్రమాదం ఉన్నందున హోర్డింగులు ముందస్తుగా కిందకు దింపాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరిని నివసించకుండా పునరావస కేంద్రాలకు తరలించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. విద్యుత్తు స్తంభాలు విరిగిపడే అవకాశం ఉన్నందున ఎలక్ట్రికల్ సిబ్బంది తక్షణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని, భూగర్భ డ్రైనేజీ, ప్రధాన కాలువలు పొంగకుండా కాలువలలోని వ్యర్థాలను తొలగించేందుకు జెసిబిలు, బాబ్ కర్ట్ లు, సిబ్బందిని బృందాలుగా నియమించి సిద్ధంగా ఉంచుకోవాలని జీవీఎంసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి అత్యవసర సమయాలలో వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అందుకు జివిఎంసిలో సిటీ ఆఫరేషన్ సెంటర్ లోను 30వ తేదీ వరకు 24 గంటలు కంట్రోల్ రూములను ఏర్పాటు చేసి అన్ని జోన్ల కార్యాలయాలకు టోల్ ఫ్రీ నెంబర్, ఫోన్ నెంబర్లు లను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. తీర ప్రాంత వెంబడి గజ ఈతగాలను సిద్ధంగా ఉంచాలని, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదును తక్షణమే కంట్రోల్ రూమ్ లలో సిబ్బంది వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారమందించాలన్నారు. తుఫాన్ కారణంగా నగరం లో విపత్తులను అధిగమించేందుకు జివిఎంసి యంత్రాంగం సిద్దంగా ఉందని, ప్రజలు ఎటువంటి ఆందోలనలకు గురికాకుండా జివిఎంసి అధికారులకు సహకారమందించాలని ప్రజలకు మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్. ఎస్ .వర్మ, ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ .ప్రభాకరరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం. దామోదరరావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నూతన శ్రీ శ్రీ గణపతి మహాదేవ్ సేవా సంఘంలో నూతన కమిటీ సభ్యులు నియామకం



**మధురవాడ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** పాత పరదేశీపాలెం కొత్త కాలనీ నివాసితులు ఆదివారం నూతనంగా కమిటీ ఏర్పాటు చేసారు. శ్రీ శ్రీ గణపతి మహాదేవ్ సేవా సంఘం గా నామకరణం చేసారు. ఈ సంఘంలో నియమితులయ్యిన సభ్యులు కాలనీ అభివృద్ధి కి కృషి చేయాలనీ ఆశిస్తూ కమిటీ సభ్యులను నియమించారు. శ్రీ శ్రీ గణపతి మహాదేవ్ సేవా సంఘం 345 నివాసాలు ఉన్నాయి. కాలనీలో నివాసితులకు ప్రభుత్వాల ఆరేళ్ళ నుండి ఎటువంటి మౌలిక వసతులు కల్పించక పోయిన ప్రమాదకరమైన రహదారుల్లో ప్రయానిస్తూ నివసిస్తున్నారు. నూతన కాలనీ కి మౌలిక వసతులు సాధనే ధ్యేయంగా శ్రీ శ్రీ గణపతి మహాదేవ్ సేవా సంఘం కమిటీ ఏర్పాటు చేసుకున్నట్లు కాలనీ నివాసితులు తెలిపారు. నూతన కాలనీ లో శ్రీ శ్రీ గణపతి మహాదేవ్ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గా సూర్యనారాయణ (బుజ్జి) అధ్యక్షులు గా రామారావు, ఉపాధ్యక్షులుగా జగన్నాథం, రామారావు, కార్యదర్శి గా నరసింహ మూర్తి (చిట్టి బాబు) సహాయక కార్యదర్శి రమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రమేష్ రెడ్డి, ట్రెసరర్ గా వీరయ్య నియమితులయ్యారు. నూతనంగా నియమితులైయ్యిన కార్యవర్గ సభ్యులకు కాలనీ ప్రజలు దుష్శాలువ తో సత్కరించి గౌరవించారు. అనంతరం నూతనంగా నియమితులయ్యిన కార్యవర్గ సభ్యులు కాలనీ అభివృద్ధి కొరకు మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రారంభంలో నివాసాలకొరకు స్థలాలు మంజూరు చేసారు. ఇచ్చిన స్థలాలలో నివాసాలకు స్థలాలు మంజూరు చేసారు కానీ ఎటువంటి మౌలిక వసతులు కల్పించ లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికలలో అన్ని పార్టీల నేతలు ప్రభుత్వం ఏర్పాటు అయ్యిన వెంటనే మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారని ప్రభుత్వం ఏర్పాటు అయ్యి దాదాపు ఏడాదిన్నార పూర్తయ్యిన అధికారులు నాయకులు ఎవరూ మాగోడు వినిపించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోనల్ కమీషనర్, జీవీఎంసీ కమీషనర్ కు, కలెక్టర్ కు ఎన్నోసార్లు వినతిపత్రం అందచేసి విజ్ఞప్తి చేశామని అయ్యిన ఎటువంటి ప్రయోజనం లేదని అన్నారు. నూతన కార్యవర్గం సభ్యులతో ఐకమత్యం గా కాలనీ నివాసితులకు మౌలిక వసతులు కల్పించే విధంగా ముందుకు సాగి కాలనీ అభివృద్ధి కి పాటుపడతామని తెలిపారు. ఈ కమిటీ ఏడాది పాటు కాలనీ అభివృద్ధి కొరకు సేవలు అందిస్తుందని తెలిపారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**- వేకువ జామునుండే శివాలయాల్లో బారులు తీరిన భక్తులు**
**- ప్రత్యేక పూజలు,అర్చనలు అభిషేకములు,నిర్వహించిన భక్తులు**
**- శివ్వాం ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ**



గరుగుబిల్లి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్: కార్తీకమాసం మొదటి సోమ వారం సందర్భంగా మండల పరిధి లోని ఆయా గ్రామాల్లోని శివాలయా ల్లో శివనామస్మరణతో మార్మోగాయి.వేకువ జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని,అభిషేకముల తో పాటు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.పవిత్ర నాగావళి నది ఒడ్డున ఉన్న శివ్వాం గ్రామంలోని శ్రీఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చ కులు అంపోలు శ్రీనివాసరావుశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి.గిజబ గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, నాగూరు గ్రామం లోని శ్రీచంద్రశేఖరస్వామి ఆలయం, అదే విధంగా గరుగుబిల్లి, రావుపల్లి, రావివలస,తోటపల్లి, పెద్దూరు, గొట్టివలస, తదితర గ్రామాల్లోని శివాలయాల్లో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేశారు.శివ్వాం గ్రామంలోని శ్రీఉమారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కమిటీ ఆధ్వ ర్యంలో అన్నప్రసాద వితరణ కార్య క్రమం చేపట్టారు.శ్రీఉమారామలింగే శ్వరస్వామి ఆలయంకు ఆయా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు అన్నప్రసాదంను స్వీకరించే సమయంలో ఎటువంటి అసౌకర్యంకు గురి కాకుండా తగు చర్యలు చేపట్టారు.గిజబ గ్రామం లోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆల యంలో సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గిజబ గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో గ్రామపంచాయతీ సర్పం చ్ మండల భాగ్యలక్ష్మి ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలం నాయుడు,మాజీ సర్పంచ్ మరడాన కృష్ణమూర్తినాయుడు,మాజీ ఎంపి టిసి సభ్యులు మండల శంకర్రావు, మండల ఫకీరునాయుడు,మరడాన గౌరీశంకర్రావు, సత్తిబాబు,రామకృష్ణ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఎటువంటి అసౌక ర్యానికి గురికాకుండా ఉండేలా తగు చర్యలు చేపట్టారు.ఆలయ అర్చకు లు కిషోర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యం లో పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

# గరుగుబిల్లి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

- ఎస్ ఐ షేక్ ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం



**గరుగుబిల్లి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** పోలీసుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో సోమ వారం విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ ఐ షేక్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీసుల అమరవీరుల వారోత్సవా లను నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈసందర్భంగా పలు కార్యక్ర మాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగముగా ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసు శాఖ విధులు, పోలీసు శాఖ ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలు, స్టేషన్ లో ప్రజలకు అందుబాటులో ఉండే సేవలపై అవగాహన కల్పించ డం, పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి, రికార్డుల నిర్వ హణ, ఎఫ్ ఐ ఆర్, లాకప్ రూమ్, వైర్లెస్ సెట్, సీసీ కెమెరాలు వల్ల కలిగే ఉపయోగాలు తదితర వాటి గురించి అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ ఐ షేక్ ఫక్రుద్దీన్ వెల్లడించారు. మోటారు వాహనాల చట్టాల గురించి విధించే జరిమానాలు, వివిధ రకాల బందోబస్తుల గురించి, విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు యూనిఫాం లేని రక్షక బటులుగా పని చేయాలని అదే విధంగా చెడు వ్యసనాలకు ఎవరు బానిస కాకుండా ఉండాలని,మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవ లసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందని ఎస్ ఐ షేక్ ఫక్రుద్దీన్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అన్నెం బాబ్జీరావు, ఉమెన్ కానిస్టేబుల్ బొత్స శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి...

## ఇన్ఛార్జ్ ఎంపీడీవో చెల్ల వెంకటరమణ



**సీతానగరం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణం గా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో గ్రామ సచివాలయ పరిధిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇన్ఛార్జ్ ఎంపీడీవో చెల్ల వెంకటరమణ ఆదేశించారు. ఈ మేరకు ఆయన గ్రామాలలో సచివాలయ సిబ్బందితో మొంథా తుఫాన్ పై అవగాహన కల్పించేందుకు గ్రామాలలో తిరుగుతూ గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది. .తుఫాను హెచ్చరి కల నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరి షత్ అభివృద్ధి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామ పంచాయతీ కార్యదర్శులను అప్రమ త్తం చేశామని ఆయన వెల్లడించారు.నది పరివా హక ప్రాంతం పరిధిలోని ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్య దర్శులు అప్రమత్తంగా ఉండి, ఇరిగేషన్ అధికారులను సంప్రదిస్తూ పైనుంచి వచ్చే నీటి ప్రవాహము మరియు దిగువకు విడుదల చేసే నీటి ప్రవాహ వివరాలను తెలుసు కుని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ అధికారులకు సమాచారం అందించాల్సి ఉందని .తుఫాన్ కారణంగా ఏగ్రామంలోనైనా విద్యుత్ స్తంభాలు విరిగిపడిన, ఇల్లు కూలిన, చెట్లు కూలిన కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సర్పంచులు తోపాటు తదితరులు పాల్గొన్నారు .

# మొంథా తుఫాన్ దృష్ట్యా అప్రమత్తమైన అధికార యంత్రాంగం

**క్షేత్రస్థాయిలో పర్యటించిన జడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి**

**అప్రమత్తమైన పోలీసు రెవెన్యూ విద్యుత్ శాఖ అధికారులు**



**పద్మనాభం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాన్ దృష్ట్యా మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రజలు అత్యవసర సమయంలో మాత్రమే ఇళ్లలోంచి బయటికి రావాలని మండల ప్రత్యేక అధికారి జ్ఞానవేణి తెలిపారు. సోమవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, తుఫాన్ దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు దిశ నిర్దేశం చేశారు.

**క్షేత్రస్థాయిలో పర్యటించిన జడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి**



మొంథా తుఫాన్ దృష్ట్యా జిల్లా పరిషత్ సీఈవో పి నారాయణమూర్తి, మండల ప్రత్యేకాధికారి జ్ఞానవేణి మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. అన్ని గ్రామాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులును ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాలలో ఉన్న రెవెన్యూ, సచివాలయ, విద్యుత్తు, వైద్య శాఖలకు సంబంధించిన అధికారులందరూ తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ఆయా గ్రామాల్లోని ప్రజలందరకూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. తుఫాన్ తీవ్రత పెరిగినా కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా, ముఖ్యంగా ప్రతి గ్రామంలో మంచినీళ్ల సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు.

**అప్రమత్తమైన పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు**

జిల్లాస్థాయి అధికారుల ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు, ఎంపీడీవో కె రూపేష్, పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ మండలం మొత్తం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ముఖ్యంగా గోస్థని నదికి ఆనుకొని ఉన్న గ్రామాలలో గస్తీ నిర్వహించటం, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను పరిశీలించటం, ముఖ్యంగా తుఫాన్ తీవ్రత పెరిగినట్లయితే ప్రజలందరూ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై ప్రజలందరికీ అవగాహన కల్పించారు. ముఖ్యంగా సామయ్యవలస గ్రామంలో ఉన్న బీబీజి లేఅవుట్ వలన ముంపుకు గురై రైతులకు పంట నష్టం కలుగకుండా కాలువలను కప్పి నిర్మించిన రోడ్డును తొలగించడం జరిగింది. తుఫాను దృష్ట్యా అన్ని పాఠశాలలకు సెలవులు ఇవ్వడం జరిగిందని, తల్లిదండ్రులు అందరూ కూడా పిల్లలను బయటకు రాకుండా చూసుకోవాలని సూచించారు. తుఫాన్ దృష్ట్యా ఎటువంటి ప్రమాదకర పరిస్థితి ఎదురైన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, మండలంలో ఉన్న ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అన్ని గ్రామాలలో వైద్య, విద్యుత్తు, మంచినీళ్ళ సమస్యల వంటివి వస్తే స్థానికంగా ఉన్న అధికారులకు సమాచారం అందించాలని ఆయా గ్రామాల నాయకులకు, ప్రజలకు దిశ నిర్దేశం చేసారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## దుగ్గేరు ఆడారుగెడ్డ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించిన అధికారులు



**మక్కువ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను హెచ్చరికల నేపద్యంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు మక్కువ మండల అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. తుఫాను తీవ్ర ప్రభావం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సోమవారం నాడు మండలంలో దుగ్గేరు ప్రాంతంలో గిరిజనులకు తుఫాన్పై అవగాహన కల్పించారు. తుఫాన్ ప్రభావంతో నదులు వాగులు పొంగు పర్లేదు ఉన్నాయి. ఈ సమయంలో వాగులు వంకలు నదులు దాట రాదని గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దుగ్గేరు గెడ్డ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించి గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మక్కువ తహశీల్దార్ కె భరత్ కుమార్, ఎంపీడీవో , ఎన్ అర్జునరావు , మక్కువ ఎస్ఐ , ఎం వెంకటరమణ , పి ఆర్ జె ఈ రంజిత్ కుమార్ తో పాటు ఆయా గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ కాచిచల్లార్చిన నీటిని త్రాగాలి

- వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్
- వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తం...డాక్టర్ తిరుమలప్రసాద్
- గ్రామస్థాయి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**గరుగుబిల్లి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా వర్షా లు కురుస్తున్న నేపథ్యంలో త్రాగు నీరు కలుషిత మైనందువల్ల ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ తెలి పారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం తుఫాను కారణంగా వర్షాలు కురుస్తు న్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల పరిధిలో వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామ సచివాలయాల పరిధిలోని వైద్య సిబ్బం దిని అప్రమ త్తంగా ఉండాలని ఇప్పటికే తెలియ జేయడం జరిగిందన్నారు.అదే విధంగా ఎటువంటి వ్యాధులు ఆశించ కుండా ఉండేలా ప్రజలు తీసుకోవల సిన జాగ్రత్తలుపై గ్రామ స్థాయి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈమేరకు గ్రామ స్థాయిలో గ్రామ సచివాలయ సిబ్బం ది,వైద్య సిబ్బంది,అంగన్వాడి సిబ్బం ది తుఫాన్ సందర్భంగా తీసుకోవల సిన జాగ్రత్తలపై తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రస్తుతం తుఫాన్ పై అత్యవసర పరిస్థితులలో గ్రామ సచివాలయాల పరిధిలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ తీసుకోవలసిన జాగ్రత్తలపై తెలియ జేయడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.

# స్వాములకు నారాయణ సేవ



**పాలకొండ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ భక్తులకు అయ్యప్ప భక్తులకు కార్తీక మాసం పురస్కరించుకొని మొదటి సోమవారం 15వ వార్డు కౌన్సిలర్ తుమ్మగుంట అయ్యప్ప శంకర్ ఆధ్వర్యంలో మహా నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## ఔషధ నియంత్రణ డీ డీ గా రజిత

**– ఏ డీ గా విజయ్ శేఖర్ కి పదోన్నతి**




**విశాఖపట్నం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ఔషద నియంత్రణ పరిపాలన శాఖ విశాఖ పట్నం డిప్యూటీ డెరెక్టర్ గా కె. రజిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ ఔషద నియంత్రణ పరిపాలన శాఖ డీ డీ గా ఉన్న విజయ్ శేఖర్ కి సంయుక్త సంచాలకులుగా పదోన్నతి లభించింది. దీంతో ఖాళీ అయిన విశాఖ డీ డీ పోస్టులో విజయ్ శేఖర్ నుంచి ఆమె బాధ్యతలు అందుకున్నారు. గతంలో ఆమె విజయనగరం, అనకాపల్లి ప్రాంత డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గా పని చేసారు. 2013లో ఆమెకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి లభించింది. పశ్చిమ గోదావరి జిల్లాలో 2013నుంచి 2016వరకు అసిస్టెంట్ డైరెక్టర్ గా, 2017 నుంచి 2022వరకు విశాఖ ఏడీగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ఆమె విజయనగరం ఏడీగా ఇప్పటి వరకు విధులు నిర్వహించి, ప్రస్తుతం ఉద్యోగోన్నతి సాధించారు. ఉత్తమ ఉద్యోగినిగా పంద్రాగస్టు దినోత్సవ వేడుకల్లో భాగంగా విజయనగరం కలెక్టర్ నుంచి ఆమె ప్రశంసాపత్రాన్ని కూడా స్వీకరించారు. ఆమె బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది ఆమెను పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు.

## వర్షాలు సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**– విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనివాసనాయుడు వెల్లడి**

**– కరెంటు స్విచ్ బోర్డులను తడిచేతులతో ఆన్ చేయవద్దు**

**– అప్రమత్తంగా విద్యుత్ శాఖ...ఏఈ శ్రీనివాసనాయుడు**




**గరుగుబిల్లి, అక్టోబర్ 27, మేజర్ న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు ఇంట్లో ఉన్న విద్యుత్ స్విచ్ బోర్డులను తడిచేతులతో వెయ్యడం, ఆపడం, చేయ వద్దని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనివాసనాయుడు వెల్లడించారు. మెంతా తుఫాను నేపథ్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని గ్రామస్థాయి విద్యుత్తు సిబ్బందికి అత్యవసర పరిస్థితులలో ఎలా ఎదుర్కోవాలన్న విషయంపై తగు సూచనలు,సలహాలను అందజేశారు. అనంతరం మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు ఇంటిలో చిన్నపిల్లలు కరెంటు వస్తువులు తాకకుండా చూసు కోవాలని పేర్కొన్నారు. ఇంటి లో వైర్లు తెగిన లేదా జాయిం ట్లు తెగినట్లయితే తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాల్సి ఉందని తెలిపారు. తడిసిన విద్యుత్ మీటర్లను ఎటువంటి పరిస్థితుల్లో ముట్టుకోవద్దని చెప్పారు. ఇంటి పరిసరాలలో, విద్యుత్తు స్తంభాలు చెట్లు మీద పడినట్లయితే సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తు న్నందువల్ల ప్రజలు తీసు కోవలసిన జాగ్రత్తలపై ఇప్పటికే గ్రామ స్థాయి విద్యుత్ శాఖ సిబ్బందికి తగు సూచనలు సలహాలను అందజేశామని ఏఈ శ్రీనువాసనాయుడు తెలిపారు.

## తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వైద్యాధికారులు,వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**– అవగాహనకు మాక్ డ్రిల్ నిర్వహణ: డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు**

**సీతానగరం, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** తఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వైద్యాధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో ముందస్తు చర్యల్లో బాగంగా సీతానగరం పి.హెచ్.సీ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసర సమయాల్లో అవసరమైన మందులు,ఐవి ఇ%శీ%జక్షన్లు, పాముకాటు చికిత్సకు ఏఎస్వి ఇంజక్షన్ల లభ్యతపై తనిఖీ చేశారు. సైక్లోన్ విపత్తుల సందర్భాలలో అత్యవసర చికిత్సా నిర్వహణ విధానంపై అవగాహన కొరకు మాక్ డ్రిల్ ను నిర్వహించారు. తుఫాన్ సమయాల్లో రోడ్ యాక్సిడెంట్స్,పాము కాటు, డ్రౌనింగ్,బిల్డింగ్ కొలాప్స్ సంభవించే అవకాశం ఉన్నందున వాటికి గురయ్యే వారికి అత్యవసర చికిత్స అందజేసే విధానంపై పిహెచ్సీలో మాక్ డ్రిల్ నిర్వహించి వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి ఆరోగ్య సమాచారం తీసుకున్నారు. క్షేత్ర స్థాయిలో మందులు,నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచాలని,కాన్పు సమయం దగ్గర్లో ఉన్న గర్భిణీలను ముందస్తుగా ఆసుపత్రిలో అడ్మిట్ చేయించాలన్నారు. అన్ని సమయాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్యం నిమిత్తం ప్రజలు ప్రయాస పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, డిపిఎంఓ డా పిఎల్. రఘుకుమార్, వైద్యాధికారి డా. ఉషారాణి,సిహెచ్ఓ ఎస్.వి రమణ,సూపర్వైజర్స్ రవణమ్మ, భవాని,గోపాల్ నాయుడు,వైద్య సిబ్బంది,108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్

**– ఎంపీడీవో పైడితల్లి, తహసి ల్దార్ పి బాల ఆధ్వర్యంలో కార్యక్రమం**

**– అవగాహన కల్పించిన డాక్టర్ తిరుమలప్రసాద్,ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్...**

**– అత్యవసర చికిత్స విధానంపై మాక్ డ్రిల్...డాక్టర్ తిరుమల ప్రసాద్**







**గరుగుబిల్లి, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన మెంతా తుఫాన్ నేపథ్యం లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలనే విషయంపై సోమవారం మండల కేంద్రంలో అధికారులు మాక్ డ్రిల్ కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం,అదే విధంగా బస్టాండు తదితర ప్రదేశాల లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి,మండల తహసిల్దార్ పి బాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమల ప్రసాద్,ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్, మండల పశుసంవర్ధక శాఖ అధికారి అలజంగి స్రవంతి, మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు,మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, వెలుగు సిసి చందాన తిరుపతిరావు తదితర శాఖల అధికారులు మాక్ డ్రిల్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు పలు అంశాలను వివరించారు. ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సహా యం నిమిత్తం వచ్చినవారికి అత్యవ సర పరిస్థితిలో ఎలా ఎదుర్కోవాలనే విషయమును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ మాక్ డ్రిల్ ద్వారా తెలియజేశారు. అత్యవసర సమయా ల్లో అవసరమైన మందులకు కొరత లేకుండా ఉండేలా తగు చర్యలు చేపట్టడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ తెలిపారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇల్లు నుండి బయటకు రావద్దని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల తహసిల్దార్ పి బాల, స్థానిక ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల సచి వాలయ పరిధిలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్యాధి కారి డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొ న్నారు.

## ఆటో డ్రైవర్‌పై దాడి చేసిన ఇద్దరు యువకులు అరెస్ట్

**మధురవాడ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** మారికవలస ప్రాంతంలో ఆటో డ్రైవర్‌పై ఇద్దరు యువకులు దాడి చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై పెద్డి అనిల్ కుమార్ (27) పిర్యాదు చేయగా పీఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా అక్టోబర్



25 తేదీ శనివారం రాత్రి పెడ్డి అనిల్ కుమార్ టిఫిన్ తీసుకొని ఇంటికి వస్తుండగా తన కాలనీకి చెందిన ఇద్దరు యువకులు పుత్తి అభిషేక్ రెడ్డి (19), కొటిపల్లి అచ్చుతరావు అలియాస్ అచ్చు (20) మద్యం మత్తులో వచ్చి డబ్బు అడిగారు. ఫిర్యాదుదారు పెడ్డి అనిల్ కుమార్ నిరాకరించడంతో ఇద్దరూ అతనిపై దాడి చేసి గాయపరిచారు. గాయపడిన వ్యక్తిని గాయత్రీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నెంబర్.625/2025 %ఖ/గా 109(1) తీ/ష% 3(5) బి ఎన్ ఎస్ -2023 కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి సోమవారం న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసును పీఎంపాలెం సీఐ జి. బాలకృష్ణ సూచనలతో ఎస్ ఐ భాస్కర్ రావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేసారు. ఈ సందర్భంగా సీఐ బాలకృష్ణ పలు సూచనలు చేసారు. మద్యం సేవించి అల్లర్లు చేయడం లేదా ఇతరులపై దాడి చేయడం తీవ్ర నేరం. ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా గమనించినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## కొండవాలు ప్రాంతాలను పర్యవేక్షించిన బుడుమూరి

**– తుఫాన్ బాధితులకు షెల్టర్లు ఏర్పాటు**



**ఆరిలోవ, అక్టోబర్ 27, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు మేరకు మ్నెంథా తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున 9 వ వార్డు కొండవాలు ప్రాంతంలో కొండచరియాలు విరిగి పడి ప్రమాదం వస్తుందేమోనని ఊహించి వారికీ సామజిక భవనాలలో భోజనం, త్రాగునీరు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు. కార్యకర్తలు అందరు అందుబాటులో ఉండి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలగకుండా మన వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు . గోవింద్ తో పాటు తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, అప్పాజీ, కెల్లి రోహిత్, జంగా రాంజీ, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# మెంథా తుఫానుపై తాసిల్దార్ సుడిగాలి పర్యటన

**– తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**తెర్లాం, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** మెంథా తుఫాన్ తీవ్రతను పరిగణలోకి తీసుకొని మండల తాసిల్దార్ జి హేమంత్ కుమార్ మండల లోనీ పలు ప్రాంతాలు సుడిగాలి పర్యటన చేశారు సోమవారం పూను వలస కాజ్వే పరిశీలించి నీటిమట్టం పెరిగితే ఎలాంటి ప్రమాదం ముంచుకు వస్తుందోనన్న ఆలోచనతో ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు .అదే విధంగా గంగన్న పాడు  నందిగాం .వి .చిన్నయ్య పేట పలు గ్రామాల్లో గల చెరువులను వాగులు పరిశీలించారు .గంగన పాడు గ్రామంలో పునరావాస కేంద్రాన్నిఏర్పాటు చేసి అక్కడ సకల సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు కుసుమూరు నందబలగా వేగవతి నది పరివాహక ప్రాంతాల ప్రజలకు ముందు జాగ్రత్తలు చర్యలుగా వారిని ఆ ప్రాంతాలకు వెళ్ళకూడదని దండోరు మూలంగా అప్రమత్త చేశారు. ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాటు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. వి. చిన్నయ్య పేట పంచాయతీ పరిధిలోగల చుక్క వలస వెంకటాపురం గ్రామాల్లో గల కాలువలను పరిశుభ్రతగా ఉంచాలని శానిటేషన్ జరిపించాలని తాగునీరు స్వచ్ఛతిగా ఉండాలా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు ..



గత మూడు రోజులుగా రెవెన్యూ సిబ్బందితో సమావేశాలు జరిపి మెంథా తుఫానుపై పలు రకాల సూచన సలహాలు అందించారు. గ్రామాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నదులు చెరువులు దగ్గరకు ప్రజలను వెళ్లకుండా నిరోధక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో దండోరాలు వేయించి ప్రజలను అప్రమత్తం చేసేందుకు చర్యలు చేపట్టారు. మేం థా తుఫాన్ మూడు రోజులు ప్రజలు ఎటు వెళ్లకుండా సురక్షితమైన స్థలాల్లో ఉండాలని చెరువులు వాగులు వద్దకు వెళ్లకూడదని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితి లోతప్ప ఎవరు బయటకు ఎక్కడికి వెళ్ళరాదు అన్నారు.  స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల రూం ఏర్పాటు చేశామని ఈ నెంబరు 9182881540 కు ఫోన్ చేసి రెవిన్యూ వారి సేవలను సద్విని చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో రెవెన్యూ అధికారులు వీఆర్వోలు మెంథా తుఫానుపై విధులు చేపట్టడంలో కృత కృత్యాలు అయ్యారనే  చెప్పాలి.

# మొంథా తుఫాన్ చర్యలపై ప్రత్యేక అధికారి సమీక్షా



**బాడంగి, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా ముందస్తు సిద్ధత చర్యల భాగంగా  సోమవారం బాడంగి మండలానికి ప్రత్యేక అధికారి, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కిరణ్‌కుమార్ మండలంలోని  అన్ని డిపార్ట్మెంట్లకు చెందినఅధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రతి సచివాలయానికి ఒక మండల అధికారిని నియమించి గ్రామ స్థాయి చర్యా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం గొల్లాది గ్రామం లో  వేగావతి నదీ ప్రాంతం,తక్కువ ఎత్తు గల ప్రాంతాల్లో, గోపీనాథ్ పట్నాయక్ చెరువు ప్రాంతాలను ఎంపీడీవో రామకృష్ణ, ఇరిగేషన్ ఏఈతో కలిసి ఆయన సందర్శించి, తుఫాన్ సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కూటమితోనే ఆర్థిక వెసులుబాటు

**: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ**



**భోగాపురం, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** పేద ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించే విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. సోమవారం పోలిపల్లి గ్రామంలో నియోజకవర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద  రూ. 6,47,054/- చెక్కులు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు అకిరి ప్రసాదరావు, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, ఏఎంసి డైరెక్టర్ మొంగం మోహన్ వెంకటరమణ, గుంపాం మాజీ సర్పంచ్ కొత్తకోట వెంకటరమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భోగాపురాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా



**భోగాపురం, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** ఏదైతే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తీర్చి గ్రామ గ్రామాన అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. సోమవారం భోగాపురం మేజర్ పంచాయతీలో వెల్నెస్ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. పంచాయతీలో అవసరమైన పనులకు ప్రతిపాదనలు పంపించామని, వాటిని పూర్తి చేసేందుకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వం విద్య, ఆరోగ్యం పై దృష్టి సారించిందని ఈ క్రమంలోనే ఈ భవనాన్ని ప్రారంభించి అందరికీ అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, పడాల శ్రీనివాసరావు, పల్లంట్ల జగదీష్, పల్ల రాంబాబు, బొల్లు త్రినాథ్, మాతా నవీన్, ఎంపీడీవో స్వరూపారాణి, ఈవోపీఆర్డి గాయత్రి ఈవో జయమ్మ, కొమ్మూరు సుభోషణరావు, ఉదయబాబు, రౌతువాసు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పంచగవ్య తో అధిక పంట దిగుబడి



**బాడంగి, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** మండలంలోని గూడెపు వలస,బాడంగి గ్రామాల్లో సోమవారం రైతుల సమక్షంలో పంచామృతంతో పంచగవ్యాన్ని సామూహికంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై. సత్యనారాయణ, ఐ సి ఆర్ పి టీ. రామలక్ష్మి రైతులకు పంచగవ్య తయారీ చేసి ఆ విధానం వివరించారు.పంచగవ్య తయారీలో 5 కిలోల ఆవు పేడ, పావు కిలో నెయ్యి, 20 లీటర్ల పంచామృతం, 3 లీటర్ల ఆవు మూత్రం, 15 అరటిపండ్లు ఉపయోగించి 15 రోజులపాటు ఉంచాలి. తయారైన ద్రావణాన్ని వరి పంటలో ఐదు లీటర్లు 100 లీటర్ల నీటిలో కలిపి, ఇతర పంటల్లో మూడు లీటర్లు ఎకరాకు పిచికారీ చేయవచ్చు.పంచగవ్య వాడకంతో మొక్కల పెరుగుదల మెరుగుపడి, గింజల నాణ్యత, బరువు పెరుగుతాయి. పూత, పింజా రాలకుండా తోట పంటలకు మేలు చేస్తుంది. ఈ ద్రావణం మూడు నెలలపాటు నిల్వ ఉంచుకోవచ్చు అని చెప్పారు  ఈ కార్యక్రమంలో రైతులతో  ఐ సి ఆర్ పికే. విశ్వనాథరాజు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**నెల్లిమర్ల, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలందరూ మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ టి జయరాం సూచించారు. సోమవారం ఆయన నెల్లిమర్ల పట్టణంలో పర్యటించారు. అత్యవసరం అయితే తప్ప ఈ మూడురోజులు బయటకి రావద్దని చెప్పారు. వృద్ధులు,పిల్లలు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మూడు రోజులకు సరిపడా నిత్యావసర సామగ్రి, తదితరాలు సమకూర్చుకోవాలని చెప్పారు. అలాగే చంపావతి నది ప్రవాహం ఎక్కువగా ఉన్నందున  నది పరిసర ప్రాంతంలోకి వెళ్లకుండా ఉండాలని సూచించారు. శిధిలావస్థ కి చేరిన భవనాలలో నివశించరాదన్నారు. నగరవాసులు అత్యవసరమైతే  వార్డు సచివాలయం సిబ్బందిని, నగర పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని చెప్పారు.



# మెంథా తుఫాన్ తీవ్రత బట్టి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలి

**గుర్ల, అక్టోబర్ 27, మేజర్న్యూస్:** మెంథా తుఫాన్ ప్రభావం తీవ్ర రూపం దాల్చే అవకాశాలు ఉన్నందున చంపావతి నది  ప్రభావిత గ్రామాల్లో తాసిల్దార్ ఆదిలక్ష్మి సోమవారం పర్యటించి ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.ముఖ్యంగా తుఫాన్లు ప్రభావం వలన.ఎస్ఎస్ఆర్ పేటగ్రామం దిగువ ప్రాంతంలో నివసిస్తున్న వారు నేత మునిగే అవకాశాలు ఉన్నాయి అక్కడ ప్రజలును ముందస్తుగా అప్రమత్తం చేశారు,అలాగే ఆనందపురం బ్రిడ్జి వద్ద చంపావతి పొంగిపొర్లె ప్రమాదం ఉండడంతో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గ్రామంలో పర్యటించి అక్కడ ప్రజలను అప్రమత్తం చేశారు.ఎప్పటికప్పుడు నది ప్రవాహ తీవ్రతను తెలుసుకుంటూ, తీవ్రతను బట్టి సురక్షిత ప్రాంతాలుకు వెళ్లాలని అక్కడి గ్రామస్తులకు వివరిస్తూ, కార్తీక మాస స్నానాలకు  నదిలోకి వెళ్ళవద్దని, పాతబడిన భవనాలు,చెట్ల వద్ద, కరెంటు స్తంభాల వద్ద గాని ఉండవద్దని మండలం లోని అన్ని గ్రామాల్లో టామ్ టామ్ వేయించి ప్రజలకు అవగాహన కల్పించి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటుచేశారు. ముఖ్యంగా మంగళవారం బుధవారం నాడు తుఫాను తీవ్రతగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు ఈ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయదారులు అంతా తమ పొలాల్లో నీరునిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఆమెతోపాటు ఎంపీడీవో రవికుమార్ డిప్యూటీ తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

